


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 06 గురువారం | మార్చి2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 170
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# యుద్ధానికైనా సిద్ధమే

- ట్రంప్ సుంకాలపై చైనా పరోక్ష హెచ్చరిక !
- చైనా వస్తువులపై దిగుమతి సుంకాలను భారీగా పెంచిన ట్రంప్
- 2.2 ట్రిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యంపై ప్రభావం
- ఇరు దేశాల మధ్య రగులుతున్న వాణిజ్య యుద్ధానికి ఆజ్యం
- ఫెంటానిల్ సమస్యను నిజంగా పరిష్కారానికి చర్చలు జరపాలన్న చైనా

2



**బీజింగ్-నవభూమిబ్యూరో**
అమెరికాలో ఫెంటానిల్ మహమ్మారి విలయ తాండవం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై మరోసారి ఉక్కుపాదం మోపారు. ఫెంటానిల్, దాని తయారీకి ఉపయోగించే రసాయనాల సరఫరాను అడ్డుకోవడంలో చైనా విఫలమైందనే కారణంతో ట్రంప్ యంత్రాంగం చైనా వస్తువులపై దిగుమతి సుంకాలను భారీగా పెంచింది. ఇది ఇరు దేశాల మధ్య రగులుతున్న వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసింది. టారిఫ్‌ల మోత.. ఇప్పటికే 10 శాతం సుంకాలు ఉండగా, అదనంగా మరో 10 శాతం సుంకాన్ని ట్రంప్ సర్కార్ విధించింది. మంగళవారం నుంచే ఈ కొత్త సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే బాటలో కెనడా, మెక్సికోలపైనా ఇదే కారణంతో సుంకాలు విధిం చడం గమనార్హం. ఈ చర్యలు దాదాపు 2.2 ట్రిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యంపై ప్రభావం చూపుతాయని అంచనా. అంతేకాదు, ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న అమెరికన్లకు ఇది మరింత భారంగా మారనుం ది. చైనా ఘాటు ప్రతిస్పందన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చైనా పై విధించిన తాజా సుంకాలపై చైనా తీవ్రంగా స్పందించింది. ఫెంటానిల్ సరఫరా విషయంలో చైనాను ముద్రవేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన చైనా, అమెరికా తనపై విధించిన 10% అదనపు సుంకాలను అన్యాయంగా అభివర్ణించింది. ఈ అంశంపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రకటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చైనా పరోక్ష హెచ్చరిక - 'యుద్ధం కావాలంటే సిద్ధం' "ఫెంటానిల్ సమస్యను నిజంగా పరిష్కరించాలని అమెరికా కోరుకుంటే, చైనాతో సమాన స్థాయిలో చర్చలు జరపాలి. కానీ, అమెరికా యుద్ధం కోరుకుంటే - అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా - మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. అటు చైనా విదే శాంగ మంత్రిత్వ శాఖ కూడా ఈ వివాదంపై కఠినంగా స్పందించింది.

# భూమికి మరో ముప్పు!

- అంతరిక్షంలో గతి తప్పిన ఓ గ్రహశకలం
- అస్టరాయిడ్ 2024 వైఆర్ 4- 2032లో భూమిని ఢీకొట్టడానికి 3.1 శాతం అవకాశాలు
- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటన
- ప్రపంచ ప్రజలను ఆందోళన కలిగిస్తున్న ఆస్టరాయిడ్
- అంతరిక్షంలో గంటకు 28,298 కి.మీ వేగంతో ప్రయాణం

2



**న్యూయార్కు-నవభూమిబ్యూరో**
అంతరిక్షంలో గతి తప్పిన ఓ గ్రహశకలం మొన్నటివరకూ భూమండలాన్ని వణికించింది. భయాందోళనలకు గురి చేసింది. 2032లో భూమిని ఢీ కొట్టడానికి అవకాశాలు ఉన్నాయంటూ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఇచ్చిన స్టేట్‌మెంట్ దీనికి ప్రధాన కారణం. విశ్వాంతరాల్లో గ్రహ శకలాలు, ఉల్కాపాతాలు సర్వసాధారణమే. అవి దారి తప్పి దిశా తెన్నూ లేకుండా తిరుగాడుతుంటాయి. గతంలో అనేక అస్టరాయిడ్స్ భూమికి అత్యంత సమీపంలో దూసుకెళ్లిన సందర్భాలూ ఎన్నో ఉన్నాయి. అస్టరాయిడ్ 2024 వైఆర్ 4- 2032లో భూమిని ఢీ కొట్టడానికి 3.1 శాతం అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది. ఆ తరువాత దాన్ని సవరించింది. ఈ గ్రహ శకలం భూమిని ఢీ కొట్టడానికి గల అంచనాల శాతాన్ని 0.004 శాతానికి కుదించింది. ఇప్పుడు తాజాగా మరో గ్రహ శకలం భూమికి అతి చేరువగా సమీపించినట్లు వెల్లడించింది నాసా. దీని పేరు ఆస్టరాయిడ్ 535844 (2015 బీవై 310). ఇది అసాధారణంగా వేగంతో భూమి వైపు దూసుకువస్తోంది. భూమికి 3.67 మిలియన్ కిలోమీటర్ల దూరంలో- అంటే భూమి, చంద్రుడికి మధ్య దూరం కంటే దాదాపు 9.5 రెట్ల దూరంలో ఈ అస్టరాయిడ్ ప్రయాణిస్తుందని నాసా అంచనా వేసింది. ఈ ఆస్టరాయిడ్ అంతరిక్షంలో గంటకు 28,298 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తోండటం నాసాను ఆందోళనకు గురి చేస్తోంది. ఇది- భూమిని ఢీ కొడితే సంభవించే ఉపద్రవం అనూహ్యంగా ఉంటుందని చెబుతోంది. నాసా సెంటర్ ఫర్ నియర్-ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్

# బీసీ ఉద్యమం ఆగదు

- భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలి...
- 2028లో బీసీ నేత సీఎం కావడం ఖాయం: తీన్మార్ మల్లన్న
- తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ భ్రమపడుతున్నారన్న మల్లన్న
- కులగణనపై రేవంత్‌తో తాను చర్చకు సిద్ధమని వ్యాఖ్య
- కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్న

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి తనను రేవంత్ సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందననే భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తామని చెప్పారు. రేవంత్ కు నచ్చకపోయినా... 2028లో బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారని చెప్పారు.
90 ఏళ్ల తర్వాత కులగణన చేస్తే చప్పట్లు కొట్టేవాడు ఒకడు కూడా లేడని అన్నారు. కులగణనపై రేవంత్ తో చర్చకు తాను సిద్ధమని

# జగన్‌ను క్షమించి వదిలేస్తున్నాం

- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్
- ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్న జగన్
- కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదన్న అయ్యన్న
- జగన్ అన్నీ తెలిసే అబద్ధాలు ఆడుతున్నాడని ఆగ్రహం

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్ష నేత హోదా ఉంటేనే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉంటుందని ఆయన అంటున్నారు. ఈ నేపథ్యంలో, జగన్ కు ప్రతిపక్ష నేత హోదా అంశంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో కీలక

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

- పేరును ప్రకటించిన పవన్ కల్యాణ్
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగబాబు పోటీ
- నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామన్న చంద్రబాబు
- నాగబాబు మంత్రి కావడం ఇక లాంఛనమే

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** జనసేన నాయకుడు కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడంలో ఫుల్ క్లారిటీ వచ్చింది. కూటమి అభ్యర్థిగా ఆయన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఆయన పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా ప్రకటించారు. తద్వారా నాగబాబు రాజ్యసభకు వెళతారని,

# మల్లన్న బీజేపీ ఏజెంట్

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు
- కులగణనపై అభ్యంతరాలుంటే మండలిలో మాట్లాడాలన్న సీతక్క
- మల్లన్న గాలి మాటలు ఎవరూ నమ్మవద్దన్న మాజీ మంత్రి జానారెడ్డి
- మల్లన్న వ్యాఖ్యలతో సంబంధం లేదన్న అగ్రనేత వీహెచ్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు.దీనితో పలువురు కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మల్లన్న బీజేపీ ఏజెంట్‌గా అభివర్ణించారు.మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్నకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు.

**మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క భేటీ**
కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు.

**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు: వంశీ చంద్ రెడ్డి**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ

# దేశంలో తొలిసారిగా కొత్త విధానం

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా వెసులుబాట్లు కల్పించే అంశంపై చర్చలు
- క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధులకై ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీంపై ప్రస్తావన..
- కొత్త తరహా విధానమని ప్రశంసించిన కేంద్ర ఆర్థిక మంత్రి




**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు.వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు.

# నిన్న నష్టాలు.. నేడు భారీ లాభాలు

- వరుస నష్టాలకు బ్రేక్ ..భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ !
- మదుపర్ల సెంటిమెంట్ బలపడటంతో రాణించిన మార్కెట్లు
- ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బలపడ్డ రూపాయి
- కలిసివచ్చిన క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ, భారీ లాభాలతో ముగిశాయి. మదుపర్ల సెంటిమెంట్ బలపడటంతో మార్కెట్లు రాణించాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రూపాయి బలపడటం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. ఉదయం నుంచే జోరు: ఉదయం నుంచే మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 73,005.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, రోజంతా అదే జోరును కొనసాగించింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా లాభపడి, ఇంట్రాడే గరిష్ఠ స్థాయి 73,933.80 పాయింట్లను తాకింది. చివరకు 740.30 పాయింట్ల లాభంతో 73,730.23 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 255.80 పాయింట్ల లాభంతో 22,338.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 22,400 మార్కుకు చేరువైనప్పటికీ, చివరకు ఆ స్థాయికి కాస్త దూరంలోనే నిలిచింది. %ూశ్రీంశీ =ము౹% హాస్పిటల్ బెడ్‌పై కదలలేని స్థితిలో ప్రభాస్..వేణు స్వామి

# బోర్డు తిప్పేసిన మరో కంపెనీ..

- అధిక వడ్డీ ఇస్తామంటూ లక్షలు వసూలు
- కోట్లాది రూపాయలతో ఉడాయించిన సంస్థ
- ప్రజల నెత్తిపై రూ.14 కోట్లకు కుచ్చుటోపీ
- హైదరాబాద్ కేంద్రంగా వెల్ విజన్ కంపెనీ
- కొత్త కొత్త స్కీములతో ప్రజలకు ఆకర్షణ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మహానగరంలో మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అమాయక ప్రజలే లక్ష్యంగా కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. పెట్టుబడుల పేరుతో కోట్లు వసూలు చేస్తూ జెండా ఎత్తేస్తున్నారు. తమ కంపెనీల్లో వేలు పెడితే లక్షలు వస్తాయని, లక్షలు పెడితే కోట్లు వస్తాయంటూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అలా వసూలు చేసిన కోట్ల రూపాయలతో ఉడాయిస్తున్నారు. చివరికి మోసపోయామని గ్రహించిన బాధితులు ఆదుకోవాలంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.
తాజాగా అలాంటి ఘటనే ఒకటి హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. కూకట్‌పల్లిలో వెల్ విజన్ కంపెనీ బోర్డు తిప్పేసింది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని బురిడీ కొట్టించిన సంస్థ యజమాని ప్రజల నెత్తిపై రూ.14 కోట్లకు కుచ్చుటోపీ పెట్టాడు. కందుల శ్రీనివాస్ అనే వ్యక్తి హైదరాబాద్ కేంద్రంగా వెల్ విజన్ కంపెనీని పెట్టాడు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని భారీగా ప్రచారం చేశాడు. ఏజెంట్లను నియమించుకుని వసూళ్లకు పాల్పడ్డాడు. అధిక వడ్డీ ఇప్పిస్తామన్న వారి మాటలు నమ్మి అనేక మంది సామాన్య ప్రజలు పెట్టుబడులు పెట్టారు.
అయితే కొన్నాళ్లపాటు సక్రమంగానే చెల్లింపులు చేసిన సంస్థ ఛైర్మన్ కందుల శ్రీనివాస్ ఆ తర్వాత కస్టమర్లను ఇబ్బందులకు గురి చేశాడు. దీనిపై గత రెండేళ్ల క్రితమే వెల్ విజన్ మోసాలను గుట్టురట్టు చేసింది. అయినా నాలుగు రకాల స్కీమ్‌లతో ప్రజల నుంచి కోట్లు వసూలు చేశాడు. తమ స్కీమ్‌ల్లో పెట్టుబడి బడితే 200 శాతం రిటర్న్ ఇస్తానని మోసాలకు తెరతీశాడు. ముందుగా కొన్ని నెలలపాటు రిటర్న్ సక్రమంగా చెల్లించి తాజాగా బోర్డు తిప్పేశాడు.
రూ.14 కోట్లు తమ వద్ద నుంచి వసూలు చేసి తిరిగి ఇవ్వడం లేదని 35 మంది బాధితులు సైబరాబాద్ ఆర్థిక విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు కందుల శ్రీనివాస్?ను అరెస్టు చేశారు. నిందితుడు ఏలూరుకు చెందిన వ్యక్తని, గతంలోనూ అతను ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. త్వరలోనే రూ.14 కోట్లను వసూలు చేసి బాధితులకు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అత్యాసకు పోయి మోసపోవద్దని ప్రజలను పోలీసులు హెచ్చరిస్తున్నారు.





## మణిపూర్‌లో వరుసగా రెండు భూకంపాలు.. ఈశాన్య రాష్ట్రాల్లో ప్రకంపనలు

**ఇంఫాల్-నవభూమి:** మణిపూర్‌లో గంట వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయి. అలాగే పలు ఈశాన్య రాష్ట్రాల్లో ప్రకంపనలు వచ్చాయి. బుధవారం ఉదయం 11.06 గంటల సమయంలో తొలుత 5.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని యైరిపోక్‌కు తూర్పున 44 కిలోమీటర్ల దూరంలో, 110 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు షిల్లాంగ్‌లోని ప్రాంతీయ భూకంప కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావం వల్ల అస్సాం, మేఘాలయాతోపాలు పలు ఈశాన్య ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయని చెప్పారు.కాగా, గంట తర్వాత మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో 4.1 తీవ్రతతో రెండో భూకంపం సంభవించింది. కామ్‌జోంగ్ జిల్లాలో 66 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని పలు భవనాల్లో పగుళ్లు కనిపించినట్లు చెప్పారు.
మరోవైపు తౌబాల్ జిల్లాలోని వాంగ్జింగ్ లామ్డింగ్‌లో జాతి ఘర్షణల్లో బాధితులైన నిరాశ్రయుల కోసం సహాయ శిబిరం నిర్వహిస్తున్న స్కూల్ బిల్డింగ్ కూడా పగుళ్లిచ్చినట్లు అధికారులు తెలిపారు. గంట వ్యవధిలో సంభవించిన రెండు భూకంపాల వల్ల జరిగిన నష్టంపై అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
గురువారం
6 । మార్చి । 2025


# 9వ తరగతి బాలిక చేసిన పనికి రూ.80 లక్షలు స్వాహా..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓ తొమ్మిదో తరగతి బాలిక చేసిన పనికి.. ఆమె నానమ్మ ఖాతాలోని రూ.80 లక్షలు స్వాహా అయ్యాయి. అయితే ఆ బాలిక తెలిసీ తెలియక చేసిన పనికి ఆ కుటుంబం భారీగా డబ్బులు కోల్పోయింది. పొలం అమ్మిన రూ.80 లక్షల డబ్బు వచ్చిందని.. ఆ మొత్తాన్ని తన నానమ్మ అకౌంట్లో వేసినట్లు ఆ బాలిక తన ఫ్రెండ్స్‌తో చెప్పింది. అయితే ఆ విషయాన్ని టెన్త్ చదివే విద్యార్థి విన్నాడు. అది కాస్తా తన అన్నకు చెప్పడంతో వారంతా ఆ రూ.80 లక్షలు కొట్టేసేందుకు ప్లాన్ చేసి అమలు చేశారు. చివరికి డబ్బులు ఖాళీ కావడంతో ఆ బాలిక బయటికి చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది.కొన్ని విషయాలు ఎవరికి చెప్పాలో, ఎక్కడ చెప్పాలో అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇక డబ్బులకు సంబంధించిన విషయాలను ఎవరికైనా చెప్పేటపుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. పొరపాటున అది వేరే వారి చెవిలో పడ్డాయంటే ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే. అయితే ఓ 9వ తరగతి చదివే బాలిక.. తమ కుటుంబానికి భూమి అమ్మగా వచ్చిన రూ.80 లక్షల డబ్బుల గురించి తన ఫ్రెండ్‌కు చెప్పే సమయంలో అక్కడే ఉన్న ఓ పదో తరగతి విద్యార్థి అది విన్నాడు. దాన్ని తన అన్న, ఇతర ఫ్రెండ్స్‌కు చెప్పాడు. ఎలాగైనా ఆ రూ.80 లక్షలు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. ఆ బాలికను భయపెట్టి, బ్లాక్ మెయిల్ చేసి వారంతా కలిసి ఆమె వద్ద నుంచి రూ.80 లక్షలు విడతలవారీగా లాగేసుకున్నారు. డబ్బులు అయిపోయినా వేధింపులు ఆగకపోవడంతో ఆ బాలిక.. తన టీచర్‌కు చెప్పడంతో విషయం బయటికి వచ్చింది.ఉత్తర్‌ప్రదేశ్ గురుగ్రామ్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
స్థానికంగా ఉన్న ఓ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని.. తన ఫ్రెండ్‌తో మాట్లాడుతూ తమ కుటుంబం పొలం అమ్మేసిందని.. అందుకు రూ.80 లక్షలు వచ్చినట్లు చెప్పింది. ఆ డబ్బులను తన నానమ్మ ఖాతాలో జమ చేసినట్లు చెప్పింది. అయితే ఆ విషయం కాస్తా 10వ తరగతి విద్యార్థి చెవిలో పడింది. వాటిని ఎలాగైనా కొట్టేయాలని అతడికి అనిపించింది. దీంతో జరిగిన విషయం మొత్తం తన సోదరుడు, ఇతర ఫ్రెండ్స్‌కు చెప్పాడు. ఆ తర్వాత వారంతా కలిసి ఆ బాలిక నానమ్మ అకౌంట్లో ఉన్న డబ్బును కాజేయాలని ప్రణాళిక రచించారు.అయితే సుమిత్ కటారియా అనే యువకుడు ఆన్‌లైన్‌లో ఆ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత ఆమె ఫొటోలను పంపించాలని కోరాడు. దీంతో అతడిని నమ్మిన బాలిక.. ఫోటోలు పంపించింది. వాటిని మార్ఫింగ్ చేసిన సుమిత్ కటారియా.. డబ్బులు ఇవ్వకపోతే వాటిని సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేస్తామని బెదిరింపులకు దిగాడు. దీంతో భయపడిపోయిన ఆ బాలిక.. తన నానమ్మకు తెలియకుండా ఆమె అకౌంట్లో ఉన్న డబ్బులు పంపించింది. ఆ తర్వాత కూడా అలాగే సుమిత్ కటారియా డబ్బులు డిమాండ్ చేయడంతో పలుమార్లు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇక చివరికి రూ.80 లక్షల డబ్బులు మొత్తం అయిపోయినా.. సుమిత్ కటారియా మాత్రం బాలికను వేధించడం ఆపలేదు. దీంతో ఏం చేయాలో అర్థం కాని ఆ బాలిక జరిగిన విషయం మొత్తం తన టీచర్‌కు చెప్పింది. అదంతా విన్న ఆ టీచర్.. బాలికను తీసుకుని నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయం మొత్తం వివరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆ నిందితుల నుంచి మొత్తం రూ.36 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పిన పోలీసులు.. దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## అసెంబ్లీ పరిసరాల్లో గుట్కా పాన్ మసాలా తినడంపై నిషేధం.. ఎందుకో తెలుసా..?



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ పరిసరాల్లో గుట్కా పాన్ మసాలా పై నిషేధం విధిస్తూ స్పీకర్ సతీష్ మహనా బుధవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. 'అసెంబ్లీ పరిసరాల్లో గుట్కా, పాన్ మసాలా తినడం నిషిద్ధం. ఈ నిర్ణయం ఈ క్షణం నుంచే అమల్లోకి వస్తుంది. ఎవరైనా ఈ నిబంధనను ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా విధించబడుతుంది. జరిమానాతోపాటు నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోబడుతాయి' అని స్పీకర్ సతీష్ మహనా చెప్పారు.మంగళవారం అసెంబ్లీ హాల్లోని కార్పెట్‌పై ఓ ఎమ్మెల్యే ఉమ్మివేశాడు. ఈ విషయం తెలుసుకున్న స్పీకర్ సిబ్బందితో కలిసి ఆ ఉమ్మిని శుభ్రం చేశారు. అనంతరం ఆయన సభలో మాట్లాడుతూ.. ఈ విషయంపై సీరియస్ అయ్యారు. అసెంబ్లీలో ఇలా ఉమ్మివేయడం మంచిపని కాదని అన్నారు. కార్పెట్‌పై ఉమ్మిన ఎమ్మెల్యేను తాను వీడియోలో చూశానని, కానీ ఆయన పరువు తీయకూడదనే ఉద్దేశంలో పేరు వెల్లడించడం లేదని చెప్పారు. సదరు ఎమ్మెల్యే తనకు తానుగా తన ఛాంబర్‌కు వచ్చి వివరణ ఇవ్వాలని, లేదంటే తానే పిలిపించి మాట్లాడాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇవాళ గుట్కా, పాన్ మసాలాపై నిషేధం విధిస్తున్నట్లు యూపీ అసెంబ్లీ స్పీకర్ ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగానే ఓ ఎమ్మెల్యే అసెంబ్లీ హాల్లో పాన్ మసాలా నమిలి ఉమ్మడం, పర్యవసానంగా అసెంబ్లీ పరిసరాల్లో గుట్కా, పాన్‌మసాలాపై స్పీకర్ బ్యాన్ విధించడం చకచకా జరిగిపోయాయి.

## అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచండి: కమల్‌హాసన్



**చెన్నై- నవభూమి:** కేంద్రం చేపట్టనున్న డీలిమి టేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఇవాళ తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఆ మీటింగ్‌లో మక్కల్ నీధి మయమ్ పార్టీ నేత కమల్‌హాసన్( కూడా పాల్గొన్నారు. మీటింగ్ తర్వాత కమల్‌హాసన్ మీడియాతో మాట్లాడారు. నా ఉద్దేశం ప్రకారం ప్రస్తుతం ఉన్న 453 పార్లమెంటరీ సీట్ల సంఖ్యలో మార్పు ఉండరాదు అని కమల్ పేర్కొన్నారు. 145 కోట్ల జనాభా ఉన్నా.. ప్రస్తుతం 453 మందితో దేశం బాగానే నడుస్తున్నదన్నారు. ఈ సంఖ్య సరిపోతుందన్నారు. ఒకవేళ పార్లమెంటరీ సీట్ల సంఖ్య పెంచాలని అనుకుంటే, అప్పుడు అన్ని ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్రాలే అమలు చేస్తాయని, అలాంటప్పుడు అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని కమల్‌హాసన్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచాలని భావిస్తే, అసెంబ్లీ సీట్ల సంఖ్యను కూడా పెంచాలన్నారు.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు.. చమోలీ జిల్లాలో కూలిన బ్రిడ్జ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరాఖండ్‌లో మళ్లీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో చమోలీ జిల్లాలో ఉన్న ఓ బ్రిడ్జ్ కూలిపోయింది. గోవింద్‌ఘాట్, హేమకుండ్ సాహిబ్ మధ్య ఉన్న మోటారు బ్రిడ్జ్ పై కొండ మీద నుంచి బండరాళ్లు వచ్చి పడ్డాయి. దీంతో ఆ వేలాడే బ్రిడ్జ్ కూలినట్లు అధికారులు చెబుతున్నారు. గోవింద్‌ఘాట్ వద్ద భారీ సైజులో ఉన్న బండరాళ్లు వచ్చి పడడం వల్ల బ్రిడ్జ్ కూలినట్లు నిర్ధారించారు. దీంతో బ్రిడ్జ్ పూర్తిగా ధ్వంసమైంది. కొన్ని రోజుల క్రితం బద్రీనాథ్ వద్ద కూడా మంచుచరియలు విరిగిపడ్డ విషయం తెలిసిందే. ఆ ఘటనలో బీఆర్వో పనులు చేపడుతున్న కార్మికులు మంచులో చిక్కుకున్నారు. ఆ ప్రమాదంలో సుమారు 6 మంది మరణించారు.

## వాయుసేనలో ప్రైవేటు భాగస్వామ్యం తప్పనిసరి




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత వాయుసేన సామర్థ్యం పెంపునకు ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోక తప్పదని ఉన్నత స్థాయి కమిటీ అభిప్రాయపడింది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యల్లో భాగంగా ప్రైవేటు సంస్థల సహకారం తీసుకొని లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సి ఉందని తెలిపింది. సకాలంలో యుద్ధ విమానాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నట్టు సాక్షాత్తూ వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ బహిరంగంగా చెప్పిన నేపథ్యంలో కమిటీ చేసిన ఈ సూచనకు ప్రాధాన్యం ఏర్పడింది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ ఆ?ధ్వర్యంలోని సాధికారిక కమిటీ సోమవారం రక్షణ మంత్రికి అందజేసిన నివేదికలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రస్తావించింది. యుద్ధ విమానాలు, ఆయుధాలు, మౌలిక వసతులు, స్థానికంగా ఉత్పత్తి తదితర అంశాల్లో ఉన్న లోటుపాట్లను అధ్యయనం చేసి, వాటిని అధిగమించడానికి సిఫార్సులు చేసింది. వాయుసేనకు 42 ఫైటర్ స్క్వాడ్రన్స్ మంజూరు కాగా, ప్రస్తుతం 30 మాత్రమే ఉన్నాయి. ఏటా 40 యుద్ధ విమానాలు సరఫరా కావాల్సి ఉండగా సకాలంలో అందడం లేదు. తేలికపాటి యుద్ధ విమానాలు (ఎల్‌సీఏ ఎంకే-1ఏ తరహావి) సరఫరా చేయడంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సామర్థ్యంపై వాయుసేన అధిపతి అనుమానాలు వ్యక్తం చేశారు కూడా. ఈ నేపథ్యంలోనే యుద్ధ విమానాల తయారీ, ఇతర అంశాల్లో ప్రైవేటు భాగస్వామ్యం తీసుకోవాలని ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసింది.

## పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం: విజయ్



**చెన్నై- నవభూమి:** లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య గొడవలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా దీనిపై తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, నటుడు విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ప్రకారం జరిగితే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వివరించారు. దీన్ని తాము ఏమాత్రం అంగీకరించబోమని వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను తాజా జనాభా ప్రాతిపదికన చేపడాతమని ఇటీవలే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రకటించింది. దీనిని అనేక రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమ రాష్ట్రాలు జనాభా పెరుగుదల నియంత్రణ చర్యలు చేపట్టాయని.. ఫలితంగా పెద్ద ఎత్తున జనాభా తగ్గిందని చెబుతున్నాయి. కానీ బీజేపీ మాత్రం ఇందుకు అంగీకరించకుండా.. కొత్తగా చేయబోయే జనాభా లెక్కల ప్రకారమే పునర్విభజన చేస్తామని చెబుతోంది. అయితే తాజాగా దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించారు. అందులో భాగంగానే 1971 జనాభా లెక్కల ప్రకారమే విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే ఇదే విషయంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ స్పందించారు. నియోజక వర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని చెప్పుకొచ్చారు. ఈ విభజన ప్రక్రియ తాజాగా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం విపరీతంగా తగ్గే అవకాశం ఉందని వివరించారు. దీన్ని ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు. గత 50 సంవత్సరాలుగా తమిళనాడు సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయని గుర్తు చేశారు. ఈక్రమంలోనే ప్రస్తుతం జనాభా తగ్గిందని.. కానీ దీన్ని ఆధారంగా చేసుకుని నియోజక వర్గాలను విభజించడం సరికాదని తెలిపారు. ఒకరి గెలుపు కోసం మరొకరిని శిక్షించడం అన్యాయం అంటూ విజయ్ వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజక వర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తర ప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య పెరిగినా తాము సహించబోమని వెల్లడించారు. ఈ సమస్యపై అన్ని పార్టీలతో కలిసి పోరాడాతమని చెప్పారు.ప్రజా ప్రతినిధుల కొరత సాధారణ ప్రజలకు సమస్యే కాదని.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, వైద్యం, రోడ్లు వంటివి సరిగ్గా లేకనే బాధ పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముందుగా ఈ సమస్యలపై

## కరెంట్ కోతలు తప్పవని అమెరికాకు కెనడా వార్నింగ్



**వాషింగ్టన్-నవభూమి:** పలు దేశాలపై ప్రతీకార సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. ఆయన మొదలుపెట్టిన ఈ యుద్ధం మరింత తీవ్రతరమవుతోంది. గతంలో ఉన్న 10 శాతం సుంకాలను అమెరికా 20శాతానికి పెంచగా.. తీనికి ప్రతీకారంగా చైనా 10-15 శాతం సుంకాలు విధించింది. అలాగే, కెనడా, మెక్సికోలపై ట్రంప్ విధించిన సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చా యి. దీనికి ప్రతీకారంగా అమెరికాపై కెనడా 25 శాతం సుంకాలను వడ్డించిందిడొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో శత్రువులు, మిత్రులు అనే తేడా లేకుండా సుంకాల మోత మోగిస్తున్నారు. పొరుగుదేశం కెనడాపైనా 25 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం కూడా దీటుగా స్పందించింది. అమెరికాపై ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కెనడాపై అమెరికా విధించిన సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. కెనడా ఇంధన ఎగుమతులపై కూడా 10 శాతం టారిఫ్ సహా తమకు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న నిర్ణయాలను కెనడా నేతలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. తాము ఆర్థికంగా దెబ్బతింటుంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ స్పష్టం చేశారు.వారు (అమెరికా) ఒంటారియోను నాశనం చేస్తుంటే.. చూస్తూ ఊరుకోను.. చిరునవ్వుతోనే నేను చేయాల్సిందంతా చేస్తాను... న్యూయార్క్, మిషిగాన్, మిన్నెసోటా రాష్ట్రాలకు కరెంట్ కోతలు విధిస్తాను. ఒంటారియోతో స్టార్‌లింక్‌కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాను.. కెనడా ప్రజలను ఆయన (ట్రంప్‌ను ఉద్దేశించి) తక్కువ అంచనా వేస్తున్నారు., మా స్టోర్ల నుంచి అమెరికా ఆల్కహాల్‌ను తొలగించే ఆలోచనలో ఉన్నాం' అని ఫోర్డ్ వ్యాఖ్యానించారు.అమెరికా దిగుమతి చేసుకున్న ఇంధనంలో కెనడా నుంచే అత్యధికంగా వెళ్తున్నాయి. కెనడా ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహజ వాయువు, ఎలక్ట్రిసిటీపైనే అమెరికా ఆధార పడింది. "మా ఇంధనంపై వారు ఆధారపడ్డారు. వారికి కూడా నొప్పి తెలియాలి" అని ఫోర్డ్ వ్యాఖ్యానించారు. చిరకాల మిత్రదేశమైన తమపై ట్రంప్ సుంకాలు ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నిస్తున్నారు. "సన్నిహిత మిత్రులు, పొరుగువారిపై ఆయన ఎందుకు దాడి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.. కెనడాపై సుంకం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందికే వస్తుంది" పేర్కొన్నారు. ఇక, స్టార్‌లింక్ ఒప్పందం కింద తొలుత 15వేల నివాసాలు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సౌకర్యం అందించాల్సి ఉంది. కాగా, ట్రంప్ సుంకాలకు ప్రతీకారంగా 25 శాతం మేర కెనడా టారిఫ్‌లు విధించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25% సుంకం వడ్డించింది.

# పాక్ మహిళ హనీ ట్రాప్‌లో రైల్వే ఉద్యోగి..

## ఆర్మీ రహస్య సమాచారం చేరవేత





**న్యూఢిల్లీ-నవభూమి:** ఓ రైల్వే ఉద్యోగికి వలపు వల విసిరిన పాక్ ఏజెంట్.. అతడి నుంచి కీలక ఆర్మీ సమాచారాన్ని సేకరించినట్లు వచ్చిన వార్తలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దీంతో ఆ రైల్వే ఉద్యోగిపై నిఘా వేసిన ఇంటెలిజెన్స్ వర్గాలు.. హనీట్రాప్ నిజమేనని తేల్చి.. అతడ్ని అరెస్ట్ చేశారు. అనంతరం విచారణ జరుపుతున్నారు. సైన్యానికి సంబంధించిన కీలకమైన, రహస్య సమాచారాన్ని ఆ ఉద్యోగి పాక్ మహిళా ఏజెంట్‌తో పంచుకున్నట్లు తేల్చారు. దీనిపై తదుపరి విచారణ జరుపుతున్నారు.భారత రహస్య సమాచారం, రక్షణ రంగానికి సంబంధించిన కీలక డేటాను దొంగిలించేందుకు.. తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే అలాంటి ప్రయత్నాలు విఫలమై దొరికిపోతున్నాయి. భారత్‌లోని పలు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను టార్గెట్‌గా చేసుకుని పాక్ గూఢచార సంస్థ-ఐఎస్ఐ.. మహిళలను ఎరగా వేసి.. వారి నుంచి కీలక డేటాను రాబడుతూ ఉంటోంది. ఇలాంటి ఘటనలు ఎప్పటినుంచో జరుగుతున్నా.. కొందరు ఉద్యోగులు మహిళల కోసం సమాచారాన్ని లీక్ చేస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని ఓ రైల్వే ఉద్యోగి.. పాక్ మహిళ హనీట్రాప్‌లో పడి.. ఆర్మీకి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరవేసినట్లు గుర్తించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ రైల్వే ఉద్యోగిని అరెస్ట్ చేసి వివరాలు సేకరిస్తున్నారు.రాజస్థాన్ బికనీర్ జిల్లా భవానీ సింగ్ అనే వ్యక్తి రైల్వేలో పాయింట్ మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే భవానీ సింగ్‌కు సోషల్ మీడియా ద్వారా పాక్ మహిళ నిమ్మి పరిచయం అయింది. అయితే ఆమె పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెంట్ అని గుర్తించలేని భవానీ సింగ్.. ఆమె అడిగిన సమాచారాన్ని అందించినట్లు తేల్చారు. బికనీర్‌లోని ఆర్మీ కార్యకలాపాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని నిమ్మి అనే పాక్ మహిళా ఏజెంట్‌కు అందించాడని.. అందుకు ప్రతిఫలంగా డబ్బు పొందినట్లు గుర్తించారు. అయితే పాకిస్తానీ మహిళ, పాక్ గూఢచార సంస్థ హనీ ట్రాప్‌లో చిక్కుకున్న భవానీ సింగ్‌ను రాజస్థాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు.. అరెస్ట్ చేశారు.ఇక రాజస్థాన్‌లో పాకిస్తాన్ కార్యకలాపాలపై నిఘా ఉంచిన ఇంటెలిజెన్స్ వర్గాలు.. తమ నిఘాలో నిమ్మీ అనే పాకిస్తానీ మహిళకు భవానీ సింగ్ చేసిన కాల్స్‌ను గుర్తించాయి. దీంతో అతడిని అరెస్ట్ చేశారు. ఇక భవానీ సింగ్‌పై నిఘా ఉంచిన అధికారులు.. మహాజన్ రైల్వే స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ జరిపి అరెస్ట్ చేశారు. అయితే గతేడాది ఫిబ్రవరిలో కూడా రాజస్థాన్‌లో ఓ వ్యక్తిని పాక్ ఐఎస్ఐ హనీట్రాప్‌లో పడేయగా.. అతడిని గుర్తించి అధికారులు అరెస్ట్ చేశారు. 2024 ఫిబ్రవరిలో మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో క్యాంటీన్ నడుపుతున్న విక్రమ్ సింగ్ అనే వ్యక్తి.. పాకిస్తాన్ మహిళలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు.

## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 ఫైన్.. ఇంతకీ కేసు ఏంటో తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి మళ్లీ కోర్టు చిక్కులు ఎదురయ్యాయి. స్వాంతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్ హాజరుకాక పోవడంపై లక్నో కోర్టు సీరియస్ అయ్యింది. ఆయనకు రూ.200 జరిమానా విధించారు న్యాయమూర్తి. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్‌గాంధీ కచ్చితంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. వీరసావర్కర్ పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న కేసులో రాహుల్ గాంధీకి ఇప్పటికే పలు మార్లు లక్నో కోర్టు సమన్లు పంపింది. కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. 2002 మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సావర్కార్‌పై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదయ్యింది. బ్రిటీష్ వాళ్లకు సావర్కర్ పనిమనిషి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్‌గాంధీ. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరించారని, సావర్కర్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని అగౌరవపరిచారని విమర్శలు వెల్లువెత్తాయి. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది.నృపేంద్ర పాండే అనే లాయర్ ఇచ్చిన ఫిర్యాదుపై లక్నోలో కేసు నమోదయ్యింది. సీఆర్‌పీసీ సెక్షన్ 156(3) కింద పాండే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో తాజాగా కేసును విచారించిన కోర్టు రాహుల్ గాంధీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్ కోర్టుకు హాజరుకాకపోతే తీవ్ర చర్యలు తప్పవని న్యాయస్థానం హెచ్చరించింది.

## ఇదేం చిత్రం గురూ.. ఆకాశం నుంచి ఈ సైజ్ రాళ్లు పడ్డాయ్



**న్యూఢిల్లీ-నవభూమి:** నేర సంఘటనలతో దేశ వ్యాప్తం గా వార్తల్లో నిలిచిన మహా రాష్ట్రలోని బీడ్‌లో ఆశ్చర్యకర ఘటన వెలుగు చూసింది. వడ్డాని తాలూకా లోని లిమ్ గావ్‌లో అకస్మాత్తుగా ఆకాశం నుండి రాళ్లు పడ్డాయి. పెద్ద శబ్దాలతో రాళ్లు పడటంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. స్థానిక అధికార యంత్రాంగం ఈ రాళ్లను స్వాధీనం చేసుకుంది. ఛత్రపతి శంభాజీ నగర్ ఎంజిఎం విశ్వవిద్యాలయానికి చెందిన నుంచి వచ్చిన భూగర్భ శాస్త్రవేత్తలు కూడా ఆ ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. అయితే, అకస్మాత్తుగా ఆకాశం నుండి రాళ్లు పడటంతో.. ఏమనా కీడు జరుగుతుందేమో అని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.వడవాని తాలూకాలోని సందడిగా ఉండే లిమ్‌గావ్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మూడు పెద్ద శబ్దాలు వినిపించాయి. ఏంటా అని వెళ్లి చూడగా పై నుంచి పడ్డ రాళ్లు కనిపించాయి. ఈ రాళ్లలో ఒకటి భికాజీ అంబురే ఇంటిపై పడింది. రాయి పడిన వేగానికి అతని ఇంటి పైకప్పు విరిగిపోయింది. మరో రెండు రాళ్లు పక్కన పొలాల్లో పడ్డాయని గ్రామస్తులు తెలిపారు.బుధవారం ఉదయం, ఛత్రపతి శంభాజీ నగర్‌లోని ఎపిజె అబ్దుల్ కలాం ఖగోళ శాస్త్రం, అంతరిక్ష శాస్త్ర కేంద్రంకు చెందిన పరిశోధకులు శ్రీనివాస్ ఔంధ్కర్ అభినవ్ విటేకర్ ఆ ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ శబ్దం దేని వల్ల వచ్చింది? రాళ్లు ఎక్కడి నుంచి పడ్డాయి..? దీని వెనక కారణమేమిటి? అన్న విషయాలపై విశ్లేషణ జరుపుతున్నారు.


## పార్లమెంట్ హౌస్‌లో ఏర్పాటు చేయబోతున్న వేద గడియారం..

**న్యూఢిల్లీ-నవభూమి:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఆధునిక వేద గడియారాలు తయారవుతున్నాయి. ఇవి హిందీ, ఇంగ్లీషులో మాత్రమే కాకుండా 189 భాషలలో సమయాన్ని తెలియజేస్తాయి. ప్రస్తుతం, విక్రమాదిత్య పరిశోధన కేంద్రంలో ఒక వేద గడియారం ఏర్పాటు చేయడం జరిగింది. దీని యాప్ కూడా లాంచ్ కానుంది. ప్రారంభంలో, ఈ గడియారాన్ని ప్రధానమంత్రి కార్యాలయం, కొత్త పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేస్తారు.గత సంవత్సరం ఫిబ్రవరి 29న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విక్రమాదిత్య వేద గడియారాన్ని ప్రారంభించారు. విక్రమాదిత్య వేద గడియారం ప్రపంచంలోనే మొట్టమొదటి గడియారం. ఇది భారతీయ సమయ గణనపై ఆధారపడి ఉంటుంది. ఈ గడియారం ప్రారంభించిన ఒక సంవత్సరం తర్వాత, 2025 మార్చి 30న విక్రమాదిత్య వేద గడియారం యాప్ ప్రారంభించడం జరుగుతోంది. దీంతో పాటు, 100 కంటే ఎక్కువ చిన్న వెర్షన్ల వేద గడియారాలు కూడా తయారు చేయడం జరిగింది. వీటిని దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ముఖ్యమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇది మన దేశ ప్రతిష్టను పెంచుతుందని భావిస్తున్నారు.ఈ వేద గడియారాలను ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తున్నామని విక్రమాదిత్య పరిశోధనా కేంద్రం డైరెక్టర్ శ్రీరామ్ తివారీ తెలిపారు. ఇందులో హిందీ, ఇంగ్లీషుతో పాటు దాదాపు 189 భాషలు ఉంటాయని అన్నారు. ఈ గడియారం ప్రత్యేకత గురించి మనం మాట్లాడుకుంటే, కరెంటు పోయినా ఈ గడియారం ఆగకుండా, దాని సమయం స్వయంచాలకంగా నడుస్తూ ఉండేలా ప్రత్యేక చిప్‌ని ఉపయోగించి దీనిని తయారు చేస్తున్నారు.



## స్నేహితురాలితో మనవరాలి చాటింగ్.. అమ్మమ్మ బ్యాంకు ఖాతా నుంచి రూ.80 లక్షలు ఖాళీ..!

సోషల్ మీడియా కొన్ని లక్షల మందికి వరంలా మారింది. చేతిలో మొబైల్ ఉంటే ప్రపంచాన్ని కళ్ల ముందు ఉంచుతోంది. అయితే ఈ సోషల్ మీడియా మోజు కొంతమందికి శాపంలా మారుతోంది. ఆర్థికంగా నష్టపోయేలా చేస్తోంది. తాజాగా హర్యానా రాష్ట్రంలోని గుర్గావ్‌లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. మనవరాలు తన స్నేహితురాలితో చేసిన చాటింగ్.. అమ్మమ్మ తన అకౌంట్ నుంచి రూ.80 లక్షలు పోగొట్టుకోవడానికి కారణమైంది.వివరాల్లోకి వెళ్తే.. గుర్గావ్‌కు చెందిన ఓ 10వ తరగతి బాలిక తన స్నేహితురాలితో చాటింగ్ చేసింది. ఈ సందర్భంగా తన అమ్మమ్మ ఖాతాలో రూ.80 లక్షలు ఉన్న విషయాన్ని చెప్పింది. ఈ విషయాన్ని స్నేహితురాలి సోదరుడు విని, తన స్నేహితుడికి చెప్పాడు. ఆ తర్వాత వారు నవీన్ కుమార్ అనే మరో వ్యక్తితో కలిసి ఆ రూ.80 లక్షలు కాజేయడానికి స్కెచ్ వేశారు. ఆ మేరకు నవీన్ కుమార్ అనే వ్యక్తి బాలికను ఆన్‌లైన్ పరిచయం చేసుకున్నాడు.అమ్మమ్మ బ్యాంక్ ఖాతాను బాలిక ఆన్‌లైన్‌లో ఆపరేట్ చేస్తున్నట్లు తెలుసుకున్నాడు. ఆ తర్వాత బాలికతో తరచూ చాటింగ్ చేస్తూ ఆమె నమ్మకాన్ని చూరగొన్నాడు. క్రమంగా ఆమెతో వీడియో కాల్స్ మాట్లాడటం ప్రారంభించాడు. ఆమెను వీడియో రికార్డు చేసి మార్ఫింగ్ చేశాడు. ఆ మార్ఫింగ్ ఫొటోలు చూపిస్తూ బ్లాక్ మెయిలింగ్ మొదలుపెట్టాడు. కావాల్సినప్పుడల్లా డబ్బులు బదిలీ చేయించుకుంటూ వచ్చాడు. ఇలా మొత్తం రూ.80 లక్షలను కాజేశాడు. అయినా బాలిక ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేదు.




## ఉచితాలతో అప్పుల ఊబిలోకి!

'ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుంది.. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. మోదీ దారిలో కేంద్రమంత్రులు కూడా ఉచితాలను విమర్శించారు. అయితే ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ. 1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించడంతో ఆ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ఈ పథకాన్ని 'గేమ్ ఛేంజర్'గా ఆ పార్టీ నేతలే అభివర్ణించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా లడ్కీ బెహన్ పథకం వల్ల బీజేపీకి పెద్ద ఎత్తున మహిళలు ఓట్లు వేశారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రకటిస్తున్న ఉచితాల హామీలను బట్టి చూస్తే ఈ పార్టీయేనా గతంలో ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగుతుంది.దేశ రాజకీయాల్లో ఈ ఉచితాల సంస్కృతి ఎంత పెనవేసుకుపోయింది అంటే ఆర్థిక వ్యవస్థపై దీని వల్ల తీవ్రమైన భారం పడుతుంది అని తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలుగుతాం అని ఆమ్ ఆద్మీ పార్టీ పలు ఎన్నికల్లో నిరూపించింది. మంచి నీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోతోంది. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి జైలు నుంచి విడుదల అయిన తర్వాత ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరిన్ని ఉచితాలను ఎడా పెడా ప్రకటించారు. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని ఈ ఎన్నికల్లో ఆప్ అధినేత ప్రకటించి ప్రత్యర్థి పార్టీలను కూడా ఆత్మరక్షణలో పడేలా చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా గెలవాలనుకుంటున్న బీజేపీ తాను కూడా ఉచితాల వర్షాన్ని కురిపించింది. కేజ్రీవాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ఇది కేవలం మొదటి భాగం మాత్రమే అనడాన్ని బట్టి కేజ్రీవాల్ ఆ పార్టీపై ఎంత ప్రభావం చూపుతున్నారో అర్థమవుతుంది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 2024%-%25లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది.రూ. 76 వేల కోట్ల ఢిల్లీ బడ్జెట్‌లో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెటరీ లోటు ఏర్పడుతుందని, పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజ్రీవాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు హామీలను కురిపించక తప్పడం లేదు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వస్తోంది.కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత దివ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రాల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. మహారాష్ట్రలో లడ్కీ బెహనా పథకం అమలు చేసేందుకు ఏటా రూ. 46వేల కోట్లు ఎలా తేవాలా అని ప్రభుత్వం గింజుకుంటున్నట్లు సమాచారం.నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు కదా. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. 'ఏదీ ఉచితంగా లభించదు. కొందరికి లభించే ఉచితాలకు సమాజంలో మరెవరో చెల్లించాల్సి వస్తుంది' అని ఆర్థికవేత్తలు అంటున్నారు. వేల కోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. అందుకే దేశంలో అసమానతలు తగ్గించాలంటే లక్షల కోట్లకు పడగలెత్తిన (సూపర్ రిచ్) సంపన్నులపై మరిన్ని పనులు విధించినప్పుడే దేశంలో అసమానతలు తగ్గుతాయని గత ఏడాది ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో జరిగిన ఒక సెమినార్‌లో ప్రసంగించిన ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెటీ అన్నారు. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బహుశా కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందిం చడాన్ని ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతోనే దేశంలో రాజకీయ పార్టీలు వారిని ప్రలోభపెట్టేందుకు ఉచితాలను ప్రయోగిస్తున్నారేమో అన్న అనుమానం కూడా లేకపోలేదు. నిజానికి ఉచితాలను అమలు చేసి రాజకీయ ప్రయోజనాలు పొందే పార్టీలు ఎవరి జేబులు కొడుతున్నాయో, సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఉచితాల వల్ల జరిగే భారీ వ్యయాన్ని భరించేందుకు ఆర్థిక లోటు లక్ష్యాలను, పెట్టుబడి, రెవిన్యూ వ్యయాలను, మౌలిక సదుపాయాలకు పెట్టే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం సవరించాల్సి వస్తోంది. దాని వల్ల ఏ వర్గం నష్టపోతోంది?ఆర్థికవేత్తల ప్రకారం సబ్సిడీలు వేరు, ఉచితాలు వేరు. సబ్సిడీల వల్ల కొన్ని సందర్భాల్లో పెట్టిన ఖర్చు తిరిగి వస్తుంది. కాని ఉచితాలు గోడకు వేసిన సున్నం లాంటిదే. ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ సేవలు అందించడాన్ని ఉచితాలుగా వర్గీకరించలేమని, వీటిలా కొన్ని ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యవంతం కావడానికి తోడ్పడతాయని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ)కి చెందిన పరిశోధకులు అంటున్నారు.

# ఈ భూతాపాన్ని ఆపేదెలా?





మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు దక్షిణ ద్వీపకల్పంలోని ఉత్తర ప్రాంతాలు, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. 1901 తర్వాత అత్యంత వెచ్చని సంవత్సరంగా 2024ని భారత వాతావరణ శాఖ నిర్ధారించింది. ఐఎండి సమాచారం మేరకు గత 124 సంవత్సరాలలో ఈ ఫిబ్రవరి అత్యంత వేడిని నమోదు చేసింది. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ. మొదటిసారిగా దేశవ్యాప్తంగా సగటు కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యంత వెచ్చని నెల. సగటు గరిష్ట ఉష్ణోగ్రత పరంగా ఫిబ్రవరి 2025 రెండవ అత్యంత ఉష్ణోగ్రత నెలగా మారింది. మార్చి నెలలో నెలవారీ గరిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉండొచ్చని కొన్ని దక్షిణ ప్రాంతాలలో తప్ప సాధారణం కంటే తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని, ఈ కాలంలో వాయువ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ నెలవారీ కనిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉండొచ్చని, ఇక్కడ సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో, ఏమో అనే సందేహం కలుగక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే ! వాడి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎప్పటి నుండో శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నారు. కర్ణుడు చావుకి కోటి కారణాలు అన్నట్లు ఈ భూతాపానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానమైంది అన్ని రకాల కాలుష్యం అన్నది కాదనలేని వాస్తవం. ధరణికి ఈగతి పట్టడానికి అగ్రదేశాల ఆగడాలే. ఎలా అంటారా అయా దేశాలు వాతావరణానికి చేస్తున్న హానే ఎక్కువ. పారిశ్రా మికీకరణ రాకతో భూఉష్ణోగ్రతలు వేగంగా పెరిగాయి. కర్మాగారాల నుండి వెలువడే హానికరమైన ఉద్గారాలు భూతాపాన్ని పెంచుతాయి. మానవ, సహజ కారకాలు రెండూ భూమి వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి.

**గ్లోబల్ వార్మింగ్ కారణమా !**

భూమి వేడెక్కడాన్ని భూతాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. దీనికి కారణం వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్హౌస్ వాయువులే ! వాతావరణంలో వేడిని బంధించే వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పగటిపూట సూర్యుడు భూవాతావరణాన్ని వేడి చేస్తాడు. రాత్రి సమయంలో భూమి చల్లబడినప్పుడు వేడి తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తుంది. ఈ ప్రక్రియలో భూ వాతావరణంలోని గ్రీన్హౌస్ వాయువుల ద్వారా వేడిని గ్రహించబడుతుంది. ఇది భూమి ఉపరితలం వేడెక్కేలా చేస్తుంది. సూర్యుని నుండి ఉష్ణశక్తి భూమికి చేరినప్పుడు భూమి ఈ శక్తిలో కొంత భాగాన్ని గ్రహిస్తుంది. మిగిలిన భాగాన్ని వేడిగా అంతరిక్షంలోకి ప్రసరిస్తుంది. భూమి యొక్క ఉపరితల ఉష్ణోగ్రత ఇన్కమింగ్, అవుట్గోయింగ్ శక్తి మధ్య ఈ సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. శక్తి సమతుల్యతలో మార్పు భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత వెచ్చగా లేదా చల్లగా మారుతుంది. ఇది దిగువ వాతావరణంలో భూమిపైన, మహా సముద్రాలలో అనేక ఇతర మార్పులకు దారితీస్తుంది.

**గ్రీన్హౌస్ లేదా హరిత వాయువులు :**

కార్బన్డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్, ఫ్లోరినేటెడ్లను గ్రీన్హౌస్ వాయువులనంటారు. మానవ కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక విప్లవం నుండి కీలకమైన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు పెరిగాయి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ సాంద్రతలు గత ఎనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు భూమి వాతావరణంలో అధికంగా ఉన్నాయి. పారిశ్రామిక పూర్వ కాలంలో ఉష్ణోగ్రతతో పోలిస్తే " రెండు డిగ్రీల సెల్సియస్ పెరుగుదల సహజ పర్యావరణం, మానవ ఆరోగ్య శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపడంతోపాటు వాతావరణంలో ప్రమాదకరమైన మార్పులు సంభవించే ప్రమాదం ఉంది. " ఈ కారణాన ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలని అంతర్జాతీయంగా నిర్ణయించడం జరిగింది. మానవ ప్రేరిత భూతాపం ప్రస్తుతం దశాబ్దానికి 0.2 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోంది. ఏడాదికి సుమారు 30 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదలవుతుంది. పారిశ్రామిక పూర్వ కాలం నుండి ప్రస్తుతానికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువుల సాంద్రతలు వరుసగా 48శాతం, 250 శాతం, 20 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఈ వాయువులు వరుసగా 18 వ శతాబ్దం నుండి దాదాపు 280 పార్ట్స్ పర్ మిలియన్ (పిపియం) నుండి 414 పిపియంకి, 722 పార్ట్స్ పర్ బిలియన్( పిపిబి ) నుండి 1867 పిపిబి కి, 270 పిపిబి నుండి 332 పిపిబి కి పెరిగాయి.

**కారణాలు:**

బొగ్గు, చమురు, శిలాజ ఇంధనాలను కాల్చడం వలన కార్బన్డయాక్సైడ్ , నైట్రస్ఆక్సైడ్లు, ఆవులు గొర్రెలు తమ ఆహారాన్ని జీర్ణం చేసేటప్పుడు మీథేన్, నైట్రోజన్ ఎరువులు నైట్రస్ఆక్సైడ్లును, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లునుండి క్లోరో ఫ్లోరో కార్బన్లు, ఫోమింగ్ ఏజెంట్లు, మంటలు ఆర్పే యంత్రాలు, ద్రావకాలు, పురుగుమందులు , ప్రోపోలెంటలు నుండి క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్‌లు, హైడ్రో ఫ్లోరోకార్బన్‌లు, పెర్ఫ్లోరోకార్బన్‌లు, సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్‌లు వంటి ఎఫ్ - గ్యాస్లు కారణమవుతున్నాయి. అటవీ నిర్మూలన, వాహనాల అధిక వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్కు కారణాలు. సూర్యుని హానికరమైన రేడియేషన్ల నుండి భూ ఉపరితలాన్ని రక్షించడానికి ఓజోన్ పొర బాధ్యత వహిస్తుంది. కానీ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్‌ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమై సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరి తద్వారా భూమి ఉష్ణోగ్రత పెరుగుతుంది. వాతావరణంలోని ఏరోసోల్స్ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఏరోసోల్‌లు చాలా చిన్నవిగా ఉండే సూక్ష్మ (ఘన లేదా ద్రవ) కణాలు. ఇవి పెద్ద కణాల వలె త్వరగా ఉపరితలంపై పడకుండా రోజుల నుండి వారాల వరకు గాలిలో ఉండిపోతాయి. శిలాజ ఇంధనాలు జీవపదార్థాలను కాల్చడం వంటి మానవ కార్యకలాపాలు ఈ పదార్థాల ఉద్గారాలకు దోహదం చేస్తాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలె కాకుండా ఏరోసోల్‌ల వాతావరణ ప్రభావాలు అవి దేనితో తయారు చేయబడ్డాయి, అవి ఎక్కడ విడుదలవుతాయి అనే దానిపై ఆధారపడి ఉంటాయి. వాటి రంగు ఇతర కారకాలపై ఆధారపడి ఏరోసోల్స్ సూర్యరశ్మిని గ్రహించవచ్చు లేదా ప్రతిబింబిస్తాయి. సూర్యరశ్మిని ప్రతిబింబించే ఏరోసోల్‌లు, అగ్నిపర్వత విస్ఫోటనాల నుండి కణాలు, బొగ్గును కాల్చడం నుండి వెలువడే సల్ఫర్ ఉద్గారాలు వంటివి శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. నలుపు కార్బన్ (మసిలో ఒక భాగం) వంటి సూర్యరశ్మిని గ్రహించేవి వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అనేది జాతీయ అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలలో పారదర్శకతను ప్రారంభించడానికి ఒక సాధనం. ఇటీవల విడుదల చేసిన క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) 2024లో మనదేశం 7 వ స్థానంలో ఉంది. గత యేడాది 8వ స్థానంలో ఉండేది. డెన్మార్క్, ఎస్టోనియా, ఫిలిప్పీన్స్ దేశాలు వరుసగా 4వ, 5వ, 6వ స్థానాలలో నిలిచాయి. మొదటి మూడు స్థానాలు ఏ దేశానికీ కేటాయించ లేదు. సిసిపిఐ యూరోపియన్ యూనియన్తో కలిపి 64 దేశాలకు ర్యాంకింగ్ ఇస్తుంది.

**పరిష్కారాలు :**

పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ కి పరిమితం చేయాలి. శిలాజ ఇందనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్, గాలి మరలునుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని అపే ప్రయత్నాలు కొనసాగించాలి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. ప్లాస్టిక్లలకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లో విద్యుత్తును వాడాలి. అధికంగా ఎసిలు వాడకూడదు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ను వినియోగించాలి. అత్యవసరం అయితేనే విమానాల్లో ప్రయాణించాలి. ప్రజలందరికీ గ్లోబల్ వార్మింగ్ గురించి చైతన్య పరచాలి. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230


# డబ్బుకు గురువులు దాసోహమా?




'చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు' అన్న చందంగా కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. డబ్బుంటే ఉపాధ్యాయ సంఘాలను తమ గుప్పెట్లో పెట్టుకోవచ్చని 'ఓటుకు నోటు' సిద్ధాంతాన్ని నమ్మిన వారి ఆశలు నిజమయ్యాయి. నామినేషన్‌కు మూడు రోజుల ముందు బరిలో దిగినా బడా వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు మాత్రమే గెలవగలరని హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత రెండోసారి కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికలు నిరూపించాయి.ఓటరు నమోదు ప్రక్రియ మొదలు నిరంతరం ఓటర్లతోనే ఉన్న ఉపాధ్యాయ సంఘాల వ్యక్తుల ఆశలు అడియాసలయ్యాయి. విద్యా వ్యవస్థ గురించి తెలియదు, ఉపాధ్యాయుల సమస్యలు తెలియవు, విధివిధానాలు తెలియవు, కనీసం హోదా, ఏ పేరుతో పిలుస్తారో తెలియదు, ప్రభుత్వ బడుల బలోపేతానికి ఏ చర్యలు అవసరమో తెలియదు. బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలు విద్యా వ్యాపారం అనే ఊబిలో చిక్కుకోకుండా ఎలా కాపాడాలో తెలియదు. మన సెలవులు, మన స్కేళ్లు, మన బెనిఫిట్స్, మన పెన్షన్స్, మన సర్వీసు రూల్స్ ఏమీ తెలియవు. మన విద్యా వ్యవస్థ ఎన్ని మేనేజ్‌మెంట్లలో ఉన్నదో తెలియదు. అయినా, ఇవన్నీ తెలియాల్సిన అవసరం మాకేంటి? అన్నట్టు, 'మా నోట్ల కట్టలతో ఓట్లు వేయించుకునే దమ్ముంది' అనే ధైర్యంతో బరిలోకి దిగారు. నోట్లతో పదవి సాధించే సత్తా ఉన్నదనే నమ్మకంతో ఆట మొదలు పెట్టారు. కార్పొరేట్ ఆలోచనలను మేధావులైన అధ్యాపక, ఉపాధ్యాయ వర్గాలు నిజమని ఈ ఎన్నిక ద్వారా రుజువు చేశారు. ఉద్యోగంలో చేరింది మొదలు ఏదో ఒక ఉపాధ్యాయ సంఘంలో సభ్యత్వాన్ని పొంది, సమస్యలపై పోరాడి, దశాబ్దాల కాలం సంఘ బాధ్యతలను చేపట్టి , ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబడ్డవారు 'నోటుకు ఓటు' అనే అస్త్రం ముందు విలవిలలాడిపోయారు.గత 25 ఏండ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేసి పెద్ద సంఘంలో బాధ్యత నిర్వర్తిస్తూ, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద విద్యార్థులు చదివే పాఠశాలలకు సౌకర్యాల కల్పనలో నేనున్నానంటూ చేయూతనిస్తూ , అనేక ఉపాధ్యాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేస్తూ, అతి పెద్ద సంఘ అభ్యర్థి అయి ఉండి, ఉపాధ్యాయ అధ్యాపక వ్యక్తులకు, వ్యక్తిగతంగా కూడా ఆత్మీయులై ఉండి, ఏడాది కాలంగా ప్రతి టీచర్నీ ఆత్మీయంగా కలిసి వారితో మమేకమైన వ్యక్తి వ్యక్తిత్వం, విలువలు, సంఘ బలం.. అన్నీ నోటుకు ఓటు ముందు చిత్తుగా ఓడిపోయాయి.సిట్టింగ్ ఎమ్మెల్సీ సేవలను కూడా ఓటుకు నోటు మింగేసింది. భావజాలం, కులవాదం, సంఘం అన్నింటినీ కాదని డబ్బు ఎవరికీ చేదు కాదని ఈ ఎన్నికలు నిరూపించాయి. డబ్బు జబ్బుకు తామేమీ అతీతులం కాదని నిరూపించారు. ఒక సాధారణ ఓటర్ కంటే దారుణంగా ఆలోచించారు. వెన్నెముక లేని వ్యక్తులుగా సమాజం ముందు నిలబడ్డారు. ఉదయాన్నే పాలవాళ్ల నుంచి, పనివాళ్ల వరకు డబ్బుకు టీచర్లు అమ్ముడుపోయారంటగా అంటుంటే తలదించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. మీ కంటే ఒక సాధారణ ఓటరే నయం పార్టీకి కట్టుబడి ఉంటారని అంటుంటే తలవంచుకోక తప్పలేదు. విద్యావంతులు, ఉపాధ్యాయ అధ్యాపకుల ఆలోచన ఎంతో దూరదృష్టితో ఉండాలి. ఎంతో చాకచక్యంగా ఉండాలి. వారు తీసుకునే నిర్ణయం ఎంతో చాణక్య నీతిని ప్రదర్శించాలి. కానీ, అది జరగలేదు. కనీసం చదువుకోని సగటు సాధారణ ఓటరు స్థాయి ఆలోచన కూడా చేయలేకపోయారు. వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి తన ఓటును నోటుకు అమ్ముకోడు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాల్సిన మన మేధావులు నోటుతో ఓటు కొనే వారి చెంప చెల్లుమనిపించేలా నిర్ణయం తీసుకుని ఉండవలసిందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ఒక ఎత్తుగడను ప్రదర్శించి డబ్బుతో ఓటు కొనొచ్చనే అహంకారాన్ని దించే సులభ ఉపాయం కూడా మన చేతుల్లోనే ఉంది. డబ్బు తీసుకొని ఓటు మాత్రం సేవ చేసే వారికి, దశాబ్దాలుగా సంఘ మాధ్యమంగా, ఉపాధ్యాయ సమస్యలపై పాటుపడుతున్న వారికి, మనతోపాటు ఉన్నవారికి వేసి ఉంటే రాబోయే కాలంలో నోటు ఎరవేసి ఓట్లు తన్నుకుపోయే కార్పొరేట్ గద్దలకు గుణపాఠం అయ్యేది. కానీ ఇక్కడ మన మేధావులు ధర్మబద్ధంగా ఆలోచించారు. డబ్బులు పెద్ద మొత్తంలో ఒకటోసారి, రెండవసారి కూడా తీసుకొని వాళ్ల రుణంలో పడకుండా ఓటు వేశారు. కానీ టీచర్ వ్యవస్థకు సంబంధం లేని వ్యక్తిని మనకు అందించి మన వేలుతో మనమే పొడుచుకునే కళ్లు లేని కబోదుల్లా, వ్యక్తిత్వం లేని అమ్ముడుపోయే వ్యక్తులుగా మిగిలిపోయారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటును అమ్ముకొని నోటును గెలిపించిందని అందరూ అభిప్రాయపడుతున్నారు.టీచర్స్‌తో నిరంతరం ఉండే వారిని పక్కన పెట్టి, కార్పొరేట్ వ్యక్తిని నెత్తిన పెట్టుకున్నారు. మొత్తం 15 మంది పోటీ చేయగా దాదాపు 54 శాతం మంది ఓటర్లు టీచర్లను కాదని పరిచయం లేని వ్యక్తికి ఓటు వేశారు. అంటే డబ్బు ప్రభావం ఎంతగా పనిచేస్తుందో తెలుస్తున్నది. కేజీబీవీ, సొసైటీ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్ గంప గుత్తగా ఒకే వైపు వేశారన్న గుసగుస వినబడుతున్నది. సంఘ నాయకులు సైతం డబ్బుకు అమ్ముడుపోయారని విమర్శలు వస్తున్నాయి. పూర్తిగా ఓటుకు నోటు మీద ఆధారపడని నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఎవరి క్యాడర్ ఓట్లు వారికే రావడంతో హోరా హోరీ పోరాటం జరిగింది. బీసీ వాదం, సంఘ బలాలు గట్టిగా పోటీ పడ్డాయి. మొత్తం మీద మేధావులు సాధారణ ఓటరు కంటే దారుణంగా ఆలోచించారని, సమాజంలో ఒక చర్చనీయ అంశంగా మారింది. డబ్బుకు గురువులు దాసోహం కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

## కోడె కడితే కోటి వరాలు..

భక్తి



దక్షిణకాశీగా... హరి హర క్షేత్రంగా... కోడెకడితే కోటి వరాలిచ్చే ఎములాడ రాజన్నగా... రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం ప్రసిద్ధి. దక్షిణకాశీగా పేరుగాంచిన ఈ ప్రసిద్ధ శైవక్షేత్రం మహాశివరాత్రికి ముస్తాబవుతున్న సందర్భంగా ఆలయ విశేషాలివి...పూర్వం నారద మహాముని భూలోకంలో సంచరిస్తూ పాపాలతో బాధపడుతున్న జనాలను చూసి... వారికి పాప విముక్తి కల్పించమని పరమశివున్ని వేడుకుంటాడు. స్వామి మొదట కాశీలో ఆ తరువాత చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం మీదుగా వేములవాడలో ఉద్భవించినట్లు కథనాలు ఉన్నాయి. దక్షయజ్ఞంలో బాహువులు కోల్పోయిన సూర్యుడు ఇక్కడ ధర్మగుండంలో స్నానం ఆచరించి బాహువులు పొందాడని... అందుచేత దీనిని భాస్కర క్షేత్రంగా పిలుస్తారనే మరో కథనం ప్రాచుర్యంలో వుంది. పూర్వం ఈ ప్రాంతాన్ని 'చెంబులవాటిక' అని పిలిచేవారు. అది కాలక్రమంలో వేములవాడగా మారిందట. ఈ ప్రాంతాన్ని క్రీ.శ 750 నుంచి 973 వరకు చాళుక్యరాజులు పాలించగా వారిలో మొదటి నరసింహుడికి రాజాదిత్య అనే బిరుదు ఉందని, ఆయన హయాంలో కట్టిన గుడి కనుక ఇక్కడ శ్రీస్వామివారు శ్రీరాజరాజేశ్వరుడు అయ్యారనేది మరో కథనం.ధర్మగుండం విశిష్టత..వేములవాడ క్షేత్రంలో వున్న కోనేరును ధర్మగుండంగా పిలుస్తారు. రాజరాజనరేంద్రుడు కుష్టువ్యాధితో బాధపడుతూ ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మగుండంలో స్నానం ఆచరించడంతో వ్యాధి నయం అయినట్లు స్థలపురాణం చెబు తోంది. అందుకే దీర్ఘకాలిక చర్మవ్యాధులతో బాధపడుతున్నవారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. స్వామివారి సన్నిధిలో నిద్రచేస్తామని మొక్కుకున్న భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, తడిదుస్తులతో స్వామిని దర్శించుకుని, తలనీలాలిస్తారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటారు. దేవతలకు నిలయం. .వేములవాడలో శ్రీరాజరాజేశ్వర స్వామి వారితో పాటుగా అనుబంధంగా అనంతకోటి పద్మనాభస్వామి, శ్రీసీతారామస్వామి వారు వైష్ణవ దేవతామూర్తులు కొలువుదీరడం మరో విశేషంగా చెప్పవచ్చు. భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, నగరేశ్వర, కేదారేశ్వర, వేణు గోపాల స్వామి, మహాలక్ష్మీ, కనకదుర్గ, మామిడిపెల్లి శ్రీసీతారామచంద్రస్వామి, అగ్ర హారం శ్రీజోడాంజనేయస్వామి దేవాలయా లున్నాయి. రాజన్నను దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు.కోడెమొక్కుల రాజన్న. ..రాజన్న ఆలయంలో తరతరాలుగా విశిష్టమైన ఆచారం ఉంది. సంతానం లేని దంపతులు తమకు కొడుకు పుడితే కోడెను కట్టేస్తామని మొక్కుకుంటారు. సంతానం కలిగిన తరువాత కోడె దూడను రాజన్నకు సమర్పించుకుంటారు. అలాగే పాడిపంటలు, పిల్ల పాప లు బాగుండాలని ఇంటివద్ద పెంచి పోషించిన కోడెలను రాజన్నకు సమర్పించి మొక్కులు తీర్చుకుం టారు. కోడెమొక్కు చెల్లించుకుంటే కోటి వరాలు ఇస్తాడని భక్తుల నమ్మకం. రాజన్న ఆలయానికి చెందిన అద్దె కోడెలను టికెట్ తీసుకుని మొక్కు చెల్లించుకునే వెసులుబాటు ఉంది.అందుబాటులోకి ఆన్‌లైన్ సేవ లు...వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఇటీవల ఆన్‌లైన్ సేవ లను అందుబాటులోకి తెచ్చారు. ఆలయంలో శ్రావణ మాసంలో బ్రేక్‌దర్శనం ఉంటుంది. రాజన్న ప్రధాన ఆలయంతో పాటు భీమేశ్వర, నగరేశ్వర, బద్దిపోచమ్మ ఆలయాల్లో జరిగే శాశ్వత పూజల వివరాలు, వసతి గదులు, నిత్య పూజల వివరాలను 'వేములవాడ డాట్ తెలంగాణ డాట్ జీవోవీ డాట్ ఇన్' అనే వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు.



రోజూ రాత్రి పడుకునేముందు చేతులకు మాయిశ్చరైజర్ రాసుకుంటూ ఉండాలి. షియా బటర్, కొబ్బరినూనె, ఇ విటమిన్ నూనెల్లో ఒకటి ఉన్న మాయిశ్చరైజర్ అయితే ప్రభావవంతంగా పనిచేస్తుంది.వెడల్పాటి గిన్నెలో మూడు గ్లాసుల గోరువెచ్చని నీళ్లు పోసి అందులో రెండు చెంచాలు ఆలివ్ ఆయిల్ వేసి కలపాలి. ఈ నీళ్లలో పావుగంటసేపు చేతులు నాననివ్వాలి. తరవాత చేతులను ఒకదానితో మరోదానిని రుద్ది మంచినీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకు ఒకసారి చేస్తూ ఉంటే చేతుల గరుకుదనం పోతుంది.చేతులను నీటితో తడిపి వాటిపై కొద్దిగా పంచదార లేదా కాఫీ పొడి వేసి బాగా రుద్దితే మృతకణాలన్నీ తొలగిపోతాయి. ఇలా రాళ్ల ఉప్పుతో చేసినా మంచి ఫలితం



## మృదువైన చేతుల కోసం...

ఉంటుంది.

పాత్రలు తోమడానికి, బట్టలు ఉతకడానికి ఉపయోగించే లిక్విడ్ సోప్‌లు, డిష్‌వాష్ బార్‌లు, ఇతర డిటర్జెంట్‌ల వల్ల చేతులకు హాని కలుగుతుంది. కాబట్టి ఆ పనులు చేసేటప్పుడు చేతులకు గ్లోవ్స్ వేసుకోవడం మంచిది.నీటి శాతం ఎక్కువగా ఉన్న తాజా పండ్లను తింటూ తరచూ నీళ్లు తాగుతూ ఉండాలి. దీనివల్ల చర్మం తేమతో నిండి చేతులు మృదువుగా మారతాయి.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
గురువారం
6 । మార్చి । 2025


# పొట్ట సమస్యలకు పరమ ఔషధం.. గ్యాస్, అసిడిటీని తరిమేసే పవర్ఫుల్ ఫుడ్



నేటి తరం అనారోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం లేకపోవడం వల్ల పెద్ద ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోంది. వీటిలో యువత కూడా ఉంటున్నారు. వీరు ఎదుర్కొనే అత్యంత సాధారణ వ్యాధులు కడుపుకు సంబంధించినవే ఉంటున్నాయి. కడుపు నొప్పి, మలబద్ధకం, అసిడిటీ, పేగు ఇన్ఫెక్షన్లు, గ్యాస్, అజీర్తి వంటివి ముఖ్యంగా వేదిస్తున్నాయి. అయితే, ఈ సమస్యలతో రోజూ ఇబ్బందిపడే బదులు ఇప్పుడే మీ పొట్ట సమస్యలకు చెక్ పెట్టేయండి. టేస్టీ ఫుడ్ తింటూనే మీరు దీని నుంచి బయటపడొచ్చు. అదెలాగో చూడండి.

మీరు చాలా కాలంగా గ్యాస్ లేదా అసిడిటీ సమస్యలతో బాధపడుతున్నారా? కానీ దీని వెనుక ఉన్న కారణం ఏమిటో మీకు తెలుసా? ఈ పేగు సమస్యలకు కారణం శరీరంలో ప్రీబయోటిక్స్ మరియు ప్రోబయోటిక్స్ లేకపోవడమేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అటువంటి పరిస్థితిలో, కడుపులో ఎక్కువ గ్యాస్ ఏర్పడుతుంది, దీనివల్ల అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనే వారికి ఇక్కడ ఒక సులభమైన మార్గం ఉంది. ఇది చాలా ఎఫెక్టివ్ గా కూడా పనిచేస్తుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి డైటీషియన్ మరియు పోషకాహార నిపుణులు ప్రొబయోటిక్ సలాడ్ ను సూచిస్తున్నారు.

ప్రీబయోటిక్ సలాడ్ ఎలా తయారు చేయాలి..

**కావలసిన పదార్థాలు..**

ప్రీబయోటిక్స్‌తో నిండిన ఈ రుచికరమైన, ఆరోగ్యకరమైన సలాడ్‌ను తయారు చేయడానికి మీరు మార్కెట్లో లభించే ఏవైనా సీజనల్ కూరగాయలను ఉపయోగించవచ్చు. దీనికి క్యారెట్లు, దుంపలు, దోసకాయలు, టమాటాలు, ఉల్లిపాయలు, ఆలివ్స్, వేయించిన నువ్వులు, ఆలివ్ ఆయిల్, మిరియాల పొడి, కొన్ని పచ్చి మిరపకాయలు, పెరుగు జోడించవచ్చు.

**తయారీ విధానం..**

ప్రొబయోటిక్ సలాడ్ సిద్ధం చేయడానికి, మీ వంటగదిలో అందుబాటులో ఉన్న కావలసిన కూరగాయలను పొడవుగా ముక్కలుగా కట్ చేసుకోండి. మీ దగ్గర క్యారెట్లు, బీట్‌రూట్లు, దోసకాయలు, పచ్చి మిరపకాయలు ఉంటే, వాటిని ఒక గిన్నెలోకి మార్చండి. ఈ కూరగాయల పైన కొద్దిగా వెనిగర్, తగినంత పింక్ సాల్ట్ వేయండి. వెనిగర్ మోతాదు మించకుండా ఒక స్పూన్ వరకే తీసుకోవాలి. అందులో పెరుగును కూడా కలుపుకోవచ్చు. వీటన్నింటిని మిక్స్ చేసి అందులో కాస్త మిరియాల పొడి చల్లుకుని కనీసం ఒక గంట పాటు దీనిని అలానే ఉంచాలి. కడుపు సమస్యల నుండి మిమ్మల్ని రక్షించే విటమిన్లు మరియు ఖనిజాలతో నిండిన ఈ సలాడ్, ఒక గంట తర్వాత తినవచ్చు. మీరు దీన్ని ఆహారంతో పాటు లేదా నేరుగా తినవచ్చు. ఇది కడుపు సమస్యల నుండి మీకు ఉపశమనం కలిగిస్తుంది. దీనితో పాటు, ఇది శరీరానికి అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

**కడుపు సమస్యలను ఎలా నివారించాలి?**

కడుపు సమస్యలను నివారించడానికి, ముందుగా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోండి. ఈ సమస్యలను అనేక విధాలుగా పరిష్కరించవచ్చు, కారం ఎక్కువగా ఉండే ఆహారాలు తినకపోవడం, ఆహారంలో ఫైబర్ మొత్తాన్ని పెంచడం, భోజనం మానేయకపోవడం, తగినంత నీరు త్రాగడం మరియు ఒత్తిడిని తగ్గించడం వంటివి. పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీ జీవనశైలిపై శ్రద్ధ వహించండి. మంచి ఆరోగ్యం బాగుండా లంటే ముందు మీ పొట్ట బాగుం డాలి. ఆరోగ్యకరమైన ఆహారం

## అందానికి ఆహారం వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే..



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.


హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచరల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి.

విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి.

ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

# మీ మెదడును గుల్ల చేస్తున్న సైలెంట్ కిల్లర్స్.. వీటి నుంచి ఇలా బయటపడండి..

మీకు తెలియకుండానే మీ మెదడు గుల్లబారుతుంది. మీకన్నా అది సోమరిగా మారిపోతుంది. అందుకు ఏకైక కారణం మీరే. అవును తెలిసీతెలియక చేసే కొన్ని అలవాట్లే మెదడు ఆరోగ్యాన్ని క్షీణించేలా చేస్తున్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. మెదడుకు పదును పెట్టడకపోవడం. ఏ చిన్న విషయానికి మొబైల్ ఫోన్ మీద ఆధారపడటం వంటివి మెదడు సామర్థ్యంపై తేరుకోలేని ప్రభావం చూపుతున్నాయట. ఇందుకు సంబంధించిన సైడ్ ఎఫెక్ట్స్ ఇప్పటికే చాలా మందిలో బయటపడుతున్నట్టు నిపుణులు చెప్తున్నారు. మన మెదడును సరైన మార్గం లో ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత



బలంగా మారుతుంది. కానీ, మారుతున్న జీవనశైలి అలవాట్లు మన జ్ఞాపకశక్తిని, ఆలోచనా నైపుణ్యాలను నెమ్మదిగా బలహీనపరుస్తాయి. మనలో చాలా మంది మెదడుకు హానికలిగించే పనులను మనకు తెలియకుండానే అలవాటు చేసుకుంటున్నాం. అందుకే చాలా మందిలో ఏకాగ్రత నిలపలేక ఇబ్బంది పడటం. లేదా మానసికంగా అలసిపోయినట్లు అనిపించడం, ఏదీ గుర్తుండకపోవడం వంటి సమస్యలకు ఈ అలవాట్లే కారణం కావచ్చు. మన జ్ఞాపకశక్తిని దెబ్బతీసే 6 రోజువారీ అలవాట్లు ఇవి.. వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం

**మల్టీ-టాస్కింగ్ మానేయండి..**

కొంతమంది మల్టీ టాస్కర్లుగా పిలిపించుకోవడానికి ఎంతో గర్వంగా ఫీలవుతుంటారు. కానీ, ఈ అలవాటు మీకుంటే ఇప్పుడే మానేయండి. ఒకే సారి ఎక్కువ పనులు చేయడం వల్ల మెదడుపై మరింత ఎక్కువ భారం పడుతుంది అని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇలా మల్టీటాస్కింగ్ చేసేటప్పుడు మన మెదడు ఒకేసారి ఎక్కువ విషయాలమీద ఫోకస్ నిలవపలేక ఇబ్బంది పడుతుంటుంది. ఇది మతిమరుపునకు దారితీస్తుంది. దీనికి బదులుగా ఒకేసారి ఒకే పనిపై ధ్యాస పెట్టి మెదడుకు కాస్త విశ్రాంతినివ్వండి.

**శారీరక శ్రమ మానేయకండి..**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. అది సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. జ్ఞాపకశక్తి సంబంధిత పరిస్థితుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక లేదా కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు కూడా మీ మెదడు శక్తిని పెంచుతాయి. మీ జ్ఞాపకశక్తిని పదునుగా ఉంచుతాయి.

**పజిల్స్ సాల్వ్ చేయండి..**

పజిల్స్, చిక్కు ప్రశ్నలు లేదా సమస్య పరిష్కారం కనుగొనడం వంటి పనులు మెదడుకు మేత వంటివి. మెదడును సవాలు చేసే అవకాశం కల్పించకపోతే అది సోమరిగా మారిపోతుంది. వ్యాయామం లేకుంటే కండరాలు బలహీనపడినట్లే, క్రమం తప్పకుండా మెదడు కూడా దానికి సరైన పనిలేకుంటే మీ జ్ఞాపకశక్తి క్షీణిస్తుంది. సుడోకు ఆడటం, క్రాస్‌వర్డ్‌ను పరిష్కరించడం లేదా కొత్త అభిరుచిని ప్రయత్నించడం కూడా మీ మెదడును నిమగ్నమై ఉంచుతుంది.


ఫోన్ పక్కన పెట్టండి..ప్రతి చిన్న విషయానికి మీ ఫోన్‌పై ఆధారపడటం వల్ల మీ మెదడు మందగిస్తుంది. నిరంతరం సమాచారం రావడం వల్ల మీ మనస్సు ఓవర్‌లోడ్ అవుతుంది, ముఖ్యమైన వివరాలపై దృష్టి పెట్టడం, గుర్తుకు తెచ్చుకోవడం కష్టమవుతుంది. అలాగే, స్క్రీన్‌లను ఎక్కువసేపు చూడటం వల్ల లోతైన ఆలోచన తగ్గుతుంది. మెదడు సమాచారాన్ని నిల్వ చేసే సామర్థ్యం బలహీనపడుతుంది. అందుకే ఫోన్ పక్కనపెట్టి బుర్రకు పనిపెట్టండి.

**ఒంటరితనం మెదడుకు చేటు..**

ఒంటరితనం వల్ల మీ మెదడు పనిచేయడం ఆపేస్తుంది. ఆలోచనలను పంచుకోవడం, ప్రియమైనవారితో సమయం గడపడం ఆలోచనా నైపుణ్యాలను పదును పెట్టడం వంటివి జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడుతుంది. మరోవైపు, మిమ్మల్ని మీరు ఒంటరిగా ఉంచుకోవడం వల్ల మానసిక సమస్యలొస్తాయి. ఒత్తిడి, నిరాశకు కూడా ఇది దారితీస్తుంది. మీ మెదడును చురుకుగా ఉంచడానికి స్నేహితులతో కనెక్ట్ అవ్వడం, సామాజిక సమూహాలలో చేరడం లేదా సరదా చర్చల్లో పాల్గొనడం అలవాటు చేసుకోండి.

## హోలీ రంగులతో జుట్టు నిర్జీవంగా మారకుండా.. జుట్టుని ఇలా సంరక్షించుకోండి..

హోలీ రోజున రకరకాల రంగులతో హోలీని ఆడుకుంటారు. అయితే ప్రస్తుతం రకరకాల రసాయన రంగులను ఉపయోగిస్తున్నారు. ఈ కారణంగా రంగులను జల్లుకునే సమయంలో చర్మం మాత్రమే కాదు.. జుట్టు కూడా నిర్జీవంగా మారుతుంది.





అంతేకాదు జుట్టు కెమికల్స్ వలన పాడవుతుంది. దీంతో జుట్టు సంరక్షణ పట్ల జాగ్రత్త వహించండి. మార్కెట్లో లభించే చాలా రంగులలో చర్మాన్ని మాత్రమే కాదు జుట్టును కూడా నిర్జీవంగా చేసే రసాయనాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో హోలీ రోజున జుట్టును రక్షించుకోవడానికి కొన్ని చిట్కాలను పాటించాలి.

చాలా మంది రంగులతో ఆడుకోకపోతే హోలీ వేడుక అసంపూర్ణమని భావిస్తారు. మరికొందరు రంగులకు దూరంగా ఉండాలని కోరుకుంటారు. అయితే ఎక్కువ మంది వయసుని మరచి మరీ హోలీ రోజున రంగులతో ఆడుకుంటారు. అయితే ఈ రంగుల వలన హాని కలగకుండా చర్మంతో పాటు జుట్టును కూడా జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. చాలా మంది తమ చర్మాన్ని రంగుల వల్ల కలిగే నష్టం నుంచి రక్షించుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తారు. అయితే రసాయన రంగులు మీ జుట్టుకు చాలా నష్టాన్ని కలిగిస్తాయి. దీని కారణంగా సిల్కీ-మృదువైన జుట్టు కూడా నిర్జీవంగా మారుతుంది. చిక్కులు పడుతుంది. కొన్ని చిట్కాల సహాయంతో హోలీ రోజున జుట్టును రసాయన రంగుల నుంచి రక్షణ కోసం కొన్ని సహజమైన చిట్కాలను పాటించవచ్చు.

అబ్బాయిలు అయినా అమ్మాయిలైనా జుట్టు విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే అమ్మాయిలు తమ జుట్టు సంరక్షణ పట్ల మరింత ఎక్కువ శ్రద్ధ పెడతారు. ముఖ్యంగా తమ జుట్టును సిల్కీగా ఉంచుకోవడానికి ఖరీదైన ఉత్పత్తులతో పాటు ఇంట్లోని ఉండే వస్తువులతో ఇంటి నివారణల చిట్కాల వరకు ప్రతిదీ ప్రయత్నిస్తారు. హోలీ రోజున కొంచెం అజాగ్రత్తగా ఉన్నా.. మీ అందమైన జుట్టు చెడిపోతుంది. కొన్ని సార్లు జుట్టు ఊడిపోయే సమస్య కూడా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో హోలీ రోజున జుట్టును రంగుల నుంచి రక్షించుకోవడానికి కొన్ని చిట్కాలను తెలుసుకుందాం.

**జుట్టును విరబోసుకుని ఉంచొద్దు**

ప్రస్తుతం ట్రెండీ రీల్స్ యుగం నడుస్తోంది. దీని కారణంగా చాలా మంది హోలీ రోజున కూడా రీల్స్ కోసం.. తమ జుట్టును విరబోసుకుంటారు. అయితే ఇలా చేయడం వలన రంగులతో ఆడుకుంటే జుట్టుకు ఎక్కువ నష్టం జరుగుతుంది. కనుక జుట్టుని హోలీ ఆడే సమయంలో గట్టిగా కట్టుకోండి. హోలీ రోజున తలపై టోపీ ధరించడం మర్చిపోవద్దు. ఇలా చేయడం వలన జుట్టు రంగుల నుంచి చాలా వరకు సురక్షితంగా ఉంటుంది.

**జుట్టుకు నూనె రాసుకోండి**

హోలీ ఆడే ముందు జుట్టుకు నూనె రాసి గట్టిగా జడ వేసుకోండి. లేదా ముడి వేసుకోండి. రంగుల నుంచి రక్షణ కోసం నూనెలో నిమ్మరసం కలిపి జుట్టుకు రాసుకోవడం మంచిది. ఇందు కోసం ఆవాలు, బాదం, కొబ్బరి లేదా ఆలివ్ నూనెను ఉపయోగించవచ్చు. రంగులతో ఆడుకునేటప్పుడు నీటి రంగులు తలపై పడకుండా చూసుకోండి.

జుట్టుకి రక్షణ పొరను ఏర్పాటు చేసుకోండి

హోలీ రోజున జుట్టును రంగుల నుంచి రక్షించుకోవడానికి ఉత్తమ మార్గం.. జుట్టుకు రక్షణ పొరను ఏర్పాటు చేసుకోవడం. హోలీ పండుగకు ముందు రోజు రాత్రి జుట్టుకు కండిషనర్ రాసి.. అనంతరం సీరం రాసుకోండి. ఇది జుట్టు మీద ఒక పొరను సృష్టిస్తుంది. అప్పుడు రంగుల వలన జుట్టుకు పెద్దగా నష్టం కలగదు. జుట్టు సిల్కీగా ఉంటుంది.

**హోలీ అనంతరం ఎలా శుభ్రం చేసుకోవాలంటే**

హోలీ ఆడిన తర్వాత కఠినమైన షాంపూలను ఉపయోగించవద్దు. జుట్టును శుభ్రం చేసిన తర్వాత.. బాగా కండిషన్ చేయండి. జుట్టు చాలా చిక్కులు పడితే పండిన అరటిపండు గుజ్జుని, పెరుగు, కలబంద జెల్‌ను కలిపి పేస్ట్ లా చేసి ఆ మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేయండి. తర్వాత 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంచి తర్వాత జుట్టును గోరు వెచ్చని నీటితో శుభ్రం

# బొప్పాయి గింజలను ఇలా ఉపయోగిస్తే.. మరింత అందంగా ప్రకాశిస్తారు..

బొప్పాయి ఏ సీజన్‌లోనైనా లభించే పండ్లలో ఒకటి. తీపి రుచిగల బొప్పాయిలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, సి, ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, రాగి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మన శరీరానికి మేలు చేస్తాయి. బొప్పాయి ఆరోగ్యానికి మంచిదని మనందరికీ తెలుసు. కానీ, బొప్పాయి గింజలు కూడా పండు లాగే చాలా ప్రయోజనకరంగా ఉంటాయని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. నిజానికి, చాలా మంది బొప్పాయి తిని దాని గింజలను పారేస్తారు. కానీ పండు లాగే, దాని విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

చర్మ సంరక్షణకు ఉపయోగం..

బొప్పాయి గింజల్లో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది . ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. అదనంగా, ఇది చనిపోయిన చర్మాన్ని క్లియర్ చేయడంలో, చర్మ తేమను కాపాడుకోవడంలో కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సి, ఎ కూడా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరిసేలా చేయడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. చర్మ సంరక్షణకు బొప్పాయి గింజలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..

మొటిమల నుండి ఉపశమనం..ముఖం మీద మొటిమలు సాధారణంగా జిడ్డుగల చర్మం వల్ల కలుగుతాయి.



చెమట, ధూళి ముఖానికి అంటుకున్నప్పుడు, అవి చర్మంలోని చిన్న రంధ్రాలలో చిక్కుకుని మొటిమల సమస్యలను కలిగిస్తాయి. దీని కోసం చాలా మంది మార్కెట్లో లభించే ఉత్పత్తులను ఉపయోగిస్తారు. కానీ, బొప్పాయి గింజలు ఈ మొటిమల సమస్యలను సులభంగా వదిలించుకోవడంలో సహాయపడతాయి. బొప్పాయి గింజలను ఈ క్రింది మార్గాల్లో ఉపయోగించడం ద్వారా అన్ని చర్మ సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చు.

బొప్పాయి గింజలను ఎలా ఉపయోగించాలి..

బొప్పాయి గింజలు మొటిమల సమస్యను వదిలించుకోవడానికి సహాయపడతాయి. బొప్పాయి గింజలను గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి మొటిమలు ఉన్న ప్రదేశంలో అప్లై చేయండి. 15-20 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడగాలి. ఇలా చేయడం ద్వారా విత్తనాలలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్‌ను తగ్గిస్తాయి. మొటిమల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. దీనితో పాటు, బొప్పాయి గింజలను గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి దానికి తేనె కలపండి. ఈ మిశ్రమంతో మీ ముఖాన్ని తేలికగా మసాజ్ చేయండి. ఇందులో ఉండే తేనె చర్మానికి తేమను అందిస్తుంది. బొప్పాయి గింజలు చర్మాన్ని బిగుతుగా చేయడంలో సహాయపడతాయి. ఇరవై నిమిషాల తర్వాత, గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోండి.

బొప్పాయి గింజలు-పాలు ఫేస్ ప్యాక్:

ముందుగా బొప్పాయి గింజలను పేస్ట్ లా తయారు చేసుకోండి. అందులో కొంచెం పాలు కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి. కొంత సమయం తర్వాత, మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ ప్యాక్ చర్మాన్ని లోతుగా పోషించి మృదువుగా చేస్తుంది. వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. ముఖ కాంతిని పెంచుతుంది.


## వరుస నష్టాల నుంచి ఉపశమనం.. సెన్సెక్స్ 740 పాయింట్లు జంప్..




**ముంబై-నవభూమి:**వరుస నష్టాలతో కుదేలైన దేశీయ సూచీలకు బుధవారం కాస్త ఉపశమనం లభించింది. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. కెనడా, మెక్సికోలపై అమెరికా విధించిన 25 శాతం సుంకాలను తగ్గించనుండడం, ఆసియా మార్కెట్ల ర్యాలీ పాజిటివ్ సెంటిమెంట్‌ను పెంచాయి. దీంతో దేశీయ సూచీలలో కూడా లాభాల కళ కనిపించింది. ఈ లాభాలతో సెన్సెక్స్ మళ్లీ 73, 500 పైకి ఎగబాకింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు ఏకంగా రెండు శాతం పెరిగాయి. మంగళవారం ముగింపు (72, 989)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు పెరిగి 73, 933 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 740 పాయింట్ల లాభంతో 73, 730వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఏకంగా 254 పాయింట్ల లాభంతో 22, 337 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ, కోఫోర్జ్ లిమిటెడ్ షేర్లు లాభాలను ఆర్జించాయి. బీఎస్ఈ లిమిటెడ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, వోల్టాస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1160 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 244 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.95 గా ఉంది.




## షాకింగ్.. ఆల్ టైం గరిష్టానికి బంగారం ధరలు..



**న్యూఢిల్లీ-నవభూమి:**బిజినెస్ డెస్క్: పసిడి ప్రియులకు బంగారం ధరలు మరోసారి షాకిచ్చాయి. ఇవాళ (05-03-2025) పసిడి ధర మళ్లీ పెరిగింది. ఇప్పటికే కొండెక్కిన ధరలు కొనుగోలుదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కాగా, https://bullions.co.in/ ప్రకారం.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,100కు పెరిగింది. 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.87,380 ధర పలికింది. మరికొన్ని రోజుల్లో ధర రూ.90 వేలకు చేరే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**వెండి ధర ఎంత పెరిగిందంటే ..**

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారంతో పాటుగా వెండి ధర కూడా భారీగా పెరిగింది. మార్చి 3 వరకు వరుసగా తగ్గడం లేదా స్థిరంగా కొనసాగుతూ వచ్చిన వెండి రేటు నేడు కిలోపై ఒక్కసారిగా రూ.2000 పెరిగింది. దీంతో కిలో వెండి ధర రూ. 1,07,000కు చేరుకుంది.

**బంగారం ధర పెరగడానికి కారణమిదే..**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న పలు నిర్ణయాలతో బంగారం ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అమెరికాతో సహా ఇతర దేశాలపై ట్రంపు భారీగా ఆంక్షలు విధిస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లలో నష్టాలు వస్తున్నాయని అంటున్నారు. స్టాక్ మార్కెట్లలో వస్తున్న నష్టాలతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిని బంగారం వైపు తరలిస్తుండటంతో పసిడి ధరల్లో మార్పులు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## రిలయన్స్‌కు డబుల్ షాక్

**న్యూఢిల్లీ-నవభూమి:**భారత కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన




రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)కు ఒకేసారి రెండు షాక్‌లు తగిలాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కేజీ బేసిన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీకి చెందిన క్షేత్రాల నుంచి అక్రమంగా గ్యాస్ (సహజవాయువు) ఉత్పత్తి చేసుకున్నందుకు గాను 281 కోట్ల డాలర్లు (దాదాపు రూ.24,500 కోట్లు) చెల్లించాలని రిలయన్స్‌కు మోదీ సర్కారు డిమాండ్ నోటీసు జారీ చేసింది. అంతేకాదు, నిర్దేశిత గడువులోగా బ్యాటరీ సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయలేకపోయినందుకు గాను ఆర్ఐఎల్ అనుబంధ విభాగమైన రిలయన్స్ న్యూ ఎనర్జీ బ్యాటరీ స్టోరేజ్ లిమిటెడ్‌పై భారీ పెనాల్టీని సైతం విధించింది. కేజీ బేసిన్ డీ6 బ్లాక్‌లో రిలయన్స్, దాని భాగస్వామి బీపీ సహజవాయువు, ఇంధన నిక్షేపాల క్షేత్రాలను కలిగి ఉన్న విషయం తెలిసిందే. రిలయన్స్ తన నిల్వలకు పక్కనే ఉన్న ఓఎన్‌జీసీ క్షేత్రాల నుంచి కూడా గ్యాస్‌ను అక్రమంగా తరలించుకోవడంతో పాటు వెలికి తీసి, విక్రయించుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంది. కాగా, ఈ కేసులో రిలయన్స్‌కు అనుకూలంగా అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కోర్టు (ఆర్బిట్రేషనల్ ట్రైబ్యునల్) ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టు గత నెల 14న తోసిపుచ్చింది. దాంతో రిలయన్స్‌తో పాటు దాని భాగస్వాములైన బీపీ, నికో లిమిటెడ్‌కు పెట్రోలియం మంత్రిత్వ శాఖ నష్టపరిహారం చెల్లించాలంటూ తాజాగా డిమాండ్ నోటీసు జారీ చేసింది.

అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ విభాగం కోసం ప్రకటించిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకంలో భాగంగా 5 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ మొదటి మైలురాయిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయలేకపోయినందుకు గాను పెనాల్టీ విధిస్తున్నట్లు రిలయన్స్ న్యూ ఎనర్జీకి భారీ పరిశ్రమల శాఖ ఈ నెల 3న నోటీసు పంపింది. ఈ జనవరి 1 నుంచి ఆలస్యమైన ప్రతి రోజుకు రూ.50 కోట్ల పెర్ఫార్మెన్స్ సెక్యూరిటీలో రోజుకు 0.1 శాతం చొప్పున జరిమానా విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటివరకు పెనాల్టీ మొత్తం రూ.3.1 కోట్లకు చేరుకుంది.

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల స్మార్ట్ ఏసీల విక్రయం

**హైదరాబాద్-నవభూమి:** బ్లూస్టా ర్ లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో 5 లక్షల స్మార్ట్ ఏసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా స్మార్ట్ ఏసీలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగానే కొత్త ఫీచర్లతో మార్కెట్లోకి సరికొత్త ఎయిర్ కండీషనర్స్ (ఏసీ)ను తీసుకువస్తున్నట్లు బ్లూస్టార్ ఎండీ బీ త్యాగరాజన్ వెల్లడించారు. మంగళవారం నాడిక్కడ మార్కెట్లోకి 150 కొత్త రూమ్ ఏసీ మోడళ్లను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్ ఏసీల విక్రయాలు లక్ష యూనిట్ల వరకు ఉండనున్నాయని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఏసీల విక్రయాలు 15 లక్షల యూనిట్లుగా ఉంటాయని భావిస్తున్నామన్నారు. అయితే 2025-26లో విక్రయాలు 20 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు త్యాగరాజన్ చెప్పారు.




2028 నాటికి శ్రీసిటీ రెండో యూనిట్ రెడీ: కాగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో 40 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న రెండో ఏసీ తయారీ యూనిట్ 2028 నాటికల్లా అందుబాటులో వస్తుందని త్యాగరాజన్ చెప్పారు. కాగా బ్లూస్టార్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో 15 శాతం వాటా ఉందని పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ అభ్యర్థుల కోసం అత్యుత్తమ జెఈఈ ప్రిపరేషన్ ప్రోగ్రామ్

### ఆకాశ్ ఇన్‌విక్టస్ ను ప్రారంభించిన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్











**హైదరాబాద్-నవభూమి:** పరీక్షా సిద్ధత సేవలలో దేశీయ నాయకుడైన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రతిభావంతులైన ఇంజనీరింగ్ అభ్యర్థుల కోసం రూపొందించిన ఆకాశ్ ఇన్‌విక్టస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ విప్లవాత్మకమైన, అధునాతన, AI ఆధారిత, వ్యక్తిగతీకరించిన, ఫలితాలపై కేంద్రీకృత కార్యక్రమం IITలు లేదా ప్రఖ్యాత అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో చేరాలనుకునే విద్యార్థులకు అనుకూలంగా రూపొందించ బడింది. ఆకాశ్ ఇన్‌విక్టస్ దాదాపు 500 మంది అత్యుత్తమ . లక్షకు పైగా విద్యార్థులను IITలలో ప్రవేశం పొందేందుకు మార్గనిర్దేశం చేసిన JEE ఫ్యాకల్టీసభ్యులను ఒకచోట చేర్చి అసాధారణమైన రీతిలో మెంటార్‌షిప్‌ను అందిస్తోంది. ఈ కోర్సు అత్యాధునికమైనది మరియు IITల్లో టాప్ ర్యాంకులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ప్రోగ్రామ్‌లో సమగ్ర ఫిజిటల్ లెర్నింగ్ మరియు ప్రత్యేక అధ్యయన వనరులు ఉన్నాయి, ఇవి ఖచ్చితమైన, AI ఆధారిత, మరియు JEE అడ్వాన్స్‌డ్‌కు అనుకూల మైన ప్రిపరేషన్‌ను నిర్ధారిస్తాయి. ఈ కఠినమైన ప్రోగ్రామ్‌లో JEE(అడ్వాన్స్‌డ్) పరీక్షకు ముందు చివరి దశలో లక్ష్యంతో కూడిన ప్రిపరేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చే సమగ్ర రివిజన్ మరియు పరీక్ష మాడ్యూల్ అందించబడుతుంది. విద్యార్థులకు ప్రత్యేకమైన సిలబస్, సందేహాల నివృత్తి సెషన్లు మరియు వారి ప్రదర్శనను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా జాగ్రత్తగా రూపొందించిన టెస్ట్ సిరీస్ అందించబడుతుంది. విద్యార్థులకు మరింత వ్యక్తిగతీకరించిన శ్రద్ధను అందించడానికి ఆకాశ్ ఇన్‌విక్టస్ చిన్న బ్యాచ్‌లను కలిగి ఉంటుంది. ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క MD&CEO శ్రీ దీపక్ మెహ్రోత్రా ఈ ప్రోగ్రామ్ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ : “ఆకాశ్ ఇన్‌విక్టస్ కేవలం కోచింగ్ ప్రోగ్రామ్ కాదుబీ ఇది IITల్లో టాప్ ర్యాంకులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థుల కోసం ఒక మార్గదర్శక ప్రయాణం. ఈ ప్రోగ్రామ్ దశాబ్దాల అనుభవం కలిగిన అత్యుత్తమ ఫ్యాకల్టీని, ఆధునిక బోధనా విధానాలను, వ్యక్తిగతీకరించిన, AI సాంకేతిక ఆధారిత అభ్యాసంను ఒకచోట చేర్చింది. మా విద్యావేత్తలు లక్షలాది మంది విద్యార్థులను IITల్లో ప్రవేశం పొందేందుకు విజయవంతంగా మెంటర్ చేశారు. మా స్టడీ మెటీరియల్‌ను పూర్తిగా నూతనీకరించాం, ఇది మొత్తం సిలబస్‌ను కవర్ చేస్తూ, పరిశ్రమలోని అత్యుత్తమ నిపుణులచే అభివృద్ధి చేయబడింది. మీరు దీన్ని మించిన మెటీరియల్ రూపొందించగలిగితే, మేము మిమ్మల్ని సన్మానించి మా బృందంలో ఆహ్వానిస్తాం” అని అన్నారు. ఆయనేమాట్లాడుతూ ,“కొన్ని నెలల క్రితం ప్రారంభమైన ఈ ప్రోగ్రామ్ ఇప్పటికే 2500ం ప్రతిభావంతులైన విద్యార్థులను ఆకర్షించింది. మూడు ప్రధాన అంశాలు -వినూత్న బోధనాపద్ధతులు మరియు కోర్సువేర్, నిపుణులైన అధ్యాపకులు, అభివృద్ధి చెందిన AI టూల్స్ - పై నిర్మించబడిన ఈ ప్రోగ్రామ్ ద్వారా JEE సంసిద్ధతలో కొత్త ప్రమాణాలను రూపొందించనుంది. ఈ కొత్త లక్షణాలన్నీ ఆకాష్ యొక్క విశ్వసనీయత, నమ్మకం, సాంకేతిక నైపుణ్యంతో మద్దతు పొందాయి” అని అన్నారు. ఈ ప్రోగ్రామ్‌లోని ముఖ్యాంశాల్లో ఒకటి అధ్యయన వనరుల వినూత్నతపై దృష్టి సారించడం. విద్యార్థులు చాప్టర్ వారీగా QR కోడ్‌లతో కూడిన ప్రాక్టీస్ వర్క్‌షీట్లు పొందుతారు, ఇవి విస్తృత పరిష్కారాలను మరియు దశల వారీగా మార్కింగ్ పద్ధతులను అందిస్తాయి. ఇది JEE సంసిద్ధతతో పాటు పాఠశాల మరియు బోర్డు పరీక్షల్లో విజయాన్ని సులభతరం చేస్తుంది. అదనపు ఫీచర్లగా ఒలింపియాడ్ పోటీ పరీక్షల కోసం వర్క్‌షాప్‌లు, గత JEE ప్రశ్నపత్రాల విస్తృతమైన ఆర్కైవ్ (చాప్టర్ వారీ విభజనలతో మరియు పరిష్కారాలతో), అలాగే JEE ఛాలెంజర్ వనరు - ఇది వ్యూహాలను మెరుగుపరచడానికి లోతైన విశ్లేషణలు, ప్రాక్టీస్ ప్రశ్నలు అందిస్తుంది. అదనంగా, ఈ ప్రోగ్రామ్ ఫిజిటల్ స్టడీ మెటీరియల్స్‌ను అనుసంధానం చేస్తుంది, భౌతిక మరియు డిజిటల్ వనరుల బలాలను కలిపి క్లిష్టమైన సమస్యలను సులభతరం చేస్తుంది. అలాగే, నిపుణులైన అధ్యాపకులచే రికార్డు చేయబడిన వీడియో లెక్చర్లను అందించడంతో విద్యార్థులు తమ సౌలభ్యానికి అనుగుణంగా నేర్చుకోవచ్చు. ఆకాష్ ఇన్విక్టస్‌లో ప్రవేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంటుంది, కేవలం ఉత్తమమైన మరియు అత్యంత కట్టుబడి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయడానికి ప్రత్యేక ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. 11వ తరగతిలో చేరే విద్యార్థులకు ఇది రెండేళ్ల ప్రోగ్రామ్‌గా, 10వ తరగతిలో చేరే విద్యార్థులకు మూడేళ్ల ప్రోగ్రామ్‌గా రూపొందించబడింది. ఇది దేశవ్యాప్తంగా 25 నగరాలలో - ఢిల్లీ NCR, చండీగఢ్, లక్నో, మీరట్, ప్రయాగ్‌రాజ్, కన్పూర్, వారణాసి, జైపూర్, కోటా, పాట్నా, రాంచీ, బొకారో, కోల్‌కతా, దుర్గాపూర్, భువనేశ్వర్, ముంబై, పుణే, నాగ్‌పూర్, అహ్మదాబాద్,వదోదర, ఇండోర్, భోపాల్, హైదరాబాద్, చెన్నై మరియు బెంగళూరులో అందుబాటులో ఉంటుంది. ఈ కోర్సును అత్యున్నత విద్యా ప్రమాణాలు మరియు మారుతున్న పరీక్ష నమూనాలకు అనుగుణంగా రూపొందించడానికి ఒక ప్రత్యేకమైన పరిశోధనా బృందం కృషి చేసింది, తద్వారా విద్యార్థులకు మార్గదర్శకమైన విద్యను అందించగలుగుతుంది.

## భారీగా రుణాలు తీసుకుంటున్న మహిళలు




**న్యూఢిల్లీ-నవభూమి:**ఇప్పుడు బ్యాంకు రుణాలు తీసుకోవడంలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు మహిళలు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, గత ఐదు సంవత్సరాల్లో భారతదేశంలో రుణాలు తీసుకునే మహిళల సంఖ్య వార్షిక రేటు 22 శాతం పెరిగింది. వ్యాపారాల కంటే వ్యక్తిగత రుణాలే ఎక్కువగా తీసుకుంటున్నారని.. సొంతంగా వీటి కోసం ఖర్చు చేస్తున్నట్లు.. నీతి ఆయోగ్‌లో వుమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫామ్ (డబ్ల్యూఈపీ), ట్రాన్స్‌యూనియన్ సిబిల్, మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎస్‌సీ) ఫ్రమ్ బారోవర్స్ టు బిల్డర్స్: వుమెన్స్ రోల్ ఇన్ ఇండియాస్ ఫైనాన్షియల్ గ్రోత్ స్టోరీ' పేరుతో రూపొందించిన సంయుక్త నివేదికలో తెలిపాయి. నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. బ్యాంకు నుండి రుణాలు తీసుకునే మహిళలు ప్రధానంగా సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే. అయినప్పటికీ ఈ మహిళల్లో చాలామంది క్రెడిట్ స్కోర్ చెక్ చేసుకునే విషయంలో నిరంతరం అప్రమత్తమంగా ఉండటం విశేషం. నివేదిక ప్రకారం, 2019 నుంచి డిసెంబర్ 2024 మధ్య దాదాపు 2.7 కోట్ల మంది మహిళలు తమ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేసుకున్నారు. బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే మహిళల సంఖ్య పెరిగింది. క్రెడిట్ స్కోర్‌లను తనిఖీ చేసే యువతుల రేటు ఏటా దాదాపు 56 శాతం పెరుగుతోంది. 2023లో క్రెడిట్ స్కోరును పర్యవేక్షించుకున్న వారి సంఖ్య 17.89% కాగా, 2024కు 19.43 శాతానికి పెరిగింది. వ్యక్తిగతరుణాలకే ప్రాధాన్యం..2024లో మహిళలు ఫైనాన్స్ వ్యాపారాలకు కేవలం మూడు శాతం రుణాలు మాత్రమే తీసుకున్నారు. మొత్తంగా చూస్తే వ్యాపార ప్రయోజనాల కోసం తెరిచిన రుణ ఖాతాల సంఖ్య 2019 నుండి 4.6 రెట్లు పెరిగింది. ఇదిలా ఉంటే 42 శాతం మంది వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, గృహ రుణాలు పొందగా..38 శాతం బంగారు రుణాల కోసం తీసుకున్నారు. మహిళా రుణగ్రహీతలలో 60 శాతం మంది పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు చెందినవారేనని నివేదిక పేర్కొంది. తీసుకున్న రుణాలను ఖర్చు చేయటంలో.. చెల్లించే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని.. నిత్యం క్రెడిట్ స్కోరు పర్యవేక్షించుకుంటూ అప్రమత్తంగా ఉన్నారని తెలిపింది. 2023తో పోల్చుకుంటే దేశంలోని మహిళల్లో ఆర్థిక విషయాల పట్ల అవగాహన పెరిగింది. ఆర్థికంగా పురుషులతో సమానంగా మహిళలు వృద్ధి సాధిస్తున్నారనేందుకు ఇదే సూచన. ఉత్తరాది మహిళలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో రుణాలు అందుకున్న మహిళల శాతం అధికంగా ఉంది. దేశవ్యాప్తంగా 2.7 కోట్ల మంది మహిళా రుణగ్రహీతలుండగా, దక్షిణాది మహిళల వాటా 1.02 కోట్లు. అత్యధిక వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్)లో మాత్రం ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలు ముందున్నాయి.

## బజాజ్ ‘ఈ-ఆటో’



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ వాహన సంస్థ బజాజ్ ఆటో..తాజాగా ఎలక్ట్రిక్ ఆటో సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. గోగో బ్రాండ్‌తో సరికొత్త ఆటోలను మార్కెట్‌కు పరిచయం చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 251 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. రెండు రకాల్లో లభించనున్న ఈ ఆటోల్లో గోగో పీ5009 రకం ధర రూ.3,26,797 గాను, పీ7012 ధర రూ.3,93,004గా నిర్ణయించింది. బ్యాటరీపై సంస్థ ఐదేండ్లపాటు వ్యారంటీ కల్పించింది.

## అయాన్ బీమ్‌తో అపోలో జట్టు




**హైదరాబాద్-నవభూమి:**క్యాన్సర్ చికిత్సకు ప్రోటాన్ బీమ్ థెరపీ సొల్యూషన్లు అందించేందుకు అయాన్ బీమ్ అప్లికేషన్స్‌తో ఒప్పందం కుదుర్చు కున్నట్టు అపోలో హాస్పిటల్స్ ప్రకటించింది. దీని కింద దేశంలో ప్రోటియస్ వన్ సిస్టమ్‌ను ప్రవేశపెడతారు. దీనివల్ల ప్రోటాన్ థెరపీలో తమ స్థానం మరింత సుస్థిరం అవుతుందని తెలిపింది.

## సకాలంలోనే వేతన పెంపు

**న్యూఢిల్లీ-నవభూమి:** న్యూజెర్సీ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న కాగ్నిజెంట్ ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా సకాలంలోనే మెరిట్ ఆధారంగా అర్హులైన ఉద్యోగులకు వేతనాల పెంపు ఉంటుందని ప్రకటించింది. ఈ ఏడాది కంపెనీలో వేతనాల పెంపు జాప్యం అవుతుందంటూ వచ్చిన వార్తలను కంపెనీ ఖండించింది. గత ఆగస్టులో తాము వేతనాలు పెంచామని, సరిగ్గా ఏడాది కాలానికి అంటే వచ్చే ఆగస్టులో వేతనాల పెంపు ఉంటుందని తెలిపింది. అలాగే మార్చి నెల మధ్యలో అర్హులైన వారందరికీ బోనస్ కూడా చెల్లిస్తామని ప్రకటించింది. ఇందుకు భిన్నంగా ఎవరు ఎలాంటి ప్రచారం చేసినా అందులో ఇసుమంత వాస్తవం కూడా ఉండదని స్పష్టం చేసింది.

## షోరూంలో కార్ లేదా బైక్ కొంటున్నారా..

### ఈ ఛార్జీలు ఎప్పుడూ చెల్లించకండి..



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు షోరూంకు వెళ్లి కారు లేదా బైక్ కొనుగోలు చేసినప్పుడు డీలర్ బిల్లులో అనేక వస్తువులకు అదనపు ఛార్జీలు జోడించే అవకాశం ఉంది. డీలర్లు మీకు తెలియకుండానే బిల్లులో చేర్చే అనేక ఛార్జీల వివరాలు ఇక్కడ ఉన్నాయి. కస్టమర్ల నుంచి షోరూం వాళ్లు వేటిపైన హిడెన్ ఛార్జీలు వసూలు చేస్తారో చాలా మందికి తెలియదు. అందుకే, మీరు చెల్లించాల్సిన అవసరం లేని ఛార్జీల గురించి మీరు తెలుసుకోవడం చాలా ముఖ్యం. వాహనం కొనుగోలు చేసేటప్పుడు కస్టమర్లపై డీలర్ వేసే **అదనపు ఛార్జీల లిస్ట్ మీకోసం..**

**నిర్వహణ లేదా లాజిస్టిక్స్ ఛార్జీలు..**

వాహనం నిర్వహణ, రవాణా లేదా లాజిస్టిక్స్ కోసం ఖర్చు చేసే డబ్బును కవర్ చేయడానికి చాలా మంది డీలర్లు అదనపు రుసుములను వసూలు చేస్తారు. వాస్తవానికి ఈ రుసుము వాహనం ధరలో చేర్చబడి ఉంటుంది. మళ్లీ మీరు దాని కోసం విడిగా చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ రకమైన ఛార్జీని డీలర్ హ్యాండ్లింగ్ ఛార్జ్ అని కూడా పిలుస్తారు. ఇది చట్టవిరుద్ధమైన చెల్లింపు.

వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ (%=ూ%) కోసం డీలర్ ఏజెంట్లు ఫీజులు లేదా సేవా ఛార్జీల రూపంలో అదనపు డబ్బును వసూలు చేస్తారు. అయితే, %=ూ% రుసుములను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. మీరు %=ూ% వద్దకు వెళ్లి కూడా చెల్లించవచ్చు. డీలర్ ఎక్కువ వసూలు చేస్తే మీరు జాగ్రత్తగా ఉండాలి.

**ఉపకరణాల రుసుము..**

చాలా మంది డీలర్లు వాహనంతో వచ్చే సీట్ కవర్లు, మ్యాట్స్ లేదా మడ్ ఫ్లాప్స్ వంటి ఉపకరణాలకు డబ్బు వసూలు చేస్తారు. అవి తప్పనిసరి అని చెబుతారు. ఇది పూర్తిగా ఆప్షనల్. మీ ఎంపిక, బడ్జెట్ ప్రకారం మీరు బయటి నుండి వీటిని మీరు కొనుగోలు చేయవచ్చు. దీనికి అదనపు డబ్బు చెల్లించాల్సిన పనిలేదు.

**వడ్డీరేట్లలో మోసాలు..**

ఫైనాన్స్ ద్వారా వాహనాలను కొనుగోలు చేసే వారికి డీలర్లు.. ఫైనాన్స్ కంపెనీల సహకారంతో వడ్డీ రేట్లపై అదనపు ఛార్జీలను జోడిస్తారు. మీరు బ్యాంకు లేదా ఫైనాన్స్ కంపెనీని నేరుగా సంప్రదించి ఛార్జీల గురించి పూర్తి సమాచారం పొందడం మంచిది. కనీసం రెండు నుండి మూడు బ్యాంకుల ఫైనాన్స్ ఆఫర్ల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి. మీకు ప్రయోజనం అనిపించే బ్యాంకు నుండి రుణం తీసుకోండి. మీకు అవకాశం ఉంటే డీలర్ ద్వారా ఫైనాన్సింగ్ చేయడాన్ని నివారించండి.

**బీమాపై అధిక ఛార్జీ..**

డీలర్ అందించే బీమా పాలసీ ఛార్జీలు తరచుగా మార్కెట్ కంటే ఎక్కువగా ఉంటాయి. మీరు వివిధ బీమా కంపెనీల రేట్లను మీరే పోల్చి చూసి మంచిది, సరసమైన ధరకే వచ్చే పాలసీని ఎంచుకోండి. ఇలా చేయడం ద్వారా మీరు బీమా పాలసీ ఖర్చును కూడా ఆదా చేసుకోవచ్చు.

ప్రీ-డెలివరీ తనిఖీ ఛార్జీలు..


ప్రీ-డెలివరీ తనిఖీ (%ాణ×%) అనేది వాహన నాణ్యతను తనిఖీ చేసే ప్రక్రియ. ఇది డీలర్ బాధ్యత. దీని కోసం డీలర్‌కు ఎటువంటి ప్రత్యేక ఛార్జీ చెల్లించకూడదు. కొంతమంది డీలర్లు ఈ ప్రక్రియ కోసం డబ్బు కూడా అడుగుతారు. ఇది తప్పు.

**ఫాస్ట్‌ట్యాగ్‌పై అదనపు ఛార్జీలు..**


ఫాస్టాగ్ రుసుమును ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చాలా మంది డీలర్లు దీనిని జారీ చేయడం పేరుతో ఎక్కువ డబ్బు వసూలు చేస్తారు. ఇది తప్పు. ఫాస్టాగ్ కోసం మీరు నిర్దేశించిన రుసుము కంటే ఎక్కువ చెల్లించకూడదు.



## 2 నెలల్లో ఎల్ఐసీకి రూ.1.50 లక్షల కోట్ల నష్టం




**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ.. దేశంలోనే అతిపెద్ద సంస్థాగత ఇన్వెస్టర్ కూడా. పాలసీదారుల నుంచి ప్రీమియం రూపంలో సేకరించిన సొమ్ములో కొంత భాగాన్ని కంపెనీ స్టాక్ మార్కెట్లోనూ పెట్టుబడిగా పెడుతుంది. మార్కెట్ పత నం కారణంగా ఈ ఏడాదిలో గడిచిన రెండు నెలల్లో ఎల్ఐసీకి ఏకంగా రూ.1.45 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. గత ఏడాది డిసెంబరు చివరి నాటికి, ఎల్ఐసీ ఈక్విటీ పెట్టుబడుల మొత్తం విలువ రూ.14.9 లక్షల కోట్లు కాగా.. ఈ ఫిబ్రవరి చివరినాటికి రూ.13.4 లక్షల కోట్లకు తగ్గింది.



# రూ.29 వాటర్ బాటిల్ అమ్మారని రూ.27.27 లక్షల ఫైన్



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు చదివింది కరెక్టే. కక్కుర్తికి పోయి రూ.20 వాటర్ బాటిల్ ను రూ.29 చొప్పున అమ్మిందో హైదరాబాద్ కు చెందిన రెస్టారెంట్. దీనిపై సదరు వినియోగదారులు కోర్టును ఆశ్రయించటంతో సదరు హోటల్ కు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే తీర్పును ఇచ్చింది. ఇంతకూ జరిగిందేమంటే..కాకినాకు చెందిన కుసుమ కల్యాణ్ 2023 డిసెంబరులో హైదరాబాద్ కు వచ్చారు. ఆయన నగర శివారు బోడుప్పల్ లోని హోటల్ ట్యూలిప్స్ గ్రాండ్ కు వెళ్లారు. అక్కడ బిర్యానీలు.. మూడు వాటర్ బాటిళ్లు కొనుగోలు చేవారు. ఒక్కో వాటర్ బాటిల్ కు రూ.29చొప్పున వసూలు చేశారు. రూ.20 బాటిల్ రూ.29 ఏమిటని ప్రశ్నించగా సానుకూలంగా స్పందించలేదు. దీంతో.. తన న్యాయవాది ద్వారా నోటీసులు పంపినా స్పందించలేదు. దీంతో..కాకినాడ వినియోగదారుల కమిషన్ ను 2024లో ఆశ్రయించారు. %యాశ్రీంశీ =ముం% - జగన్ గతాన్ని మరిచిపోయారు అధ్యక్షా: నారా లోకేష్ ఈ కేసును విచారించిన కాకినాడ వినియోగదారు కమిషన్ అధ్యక్షుడు రఘుపతి వసంత్ కుమార్, సభ్యులు చొక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావులు షాకింగ్ తీర్పును ఇచ్చారు. ఫిర్యాదుదారుకు హోటల్ యాజమాన్యం నష్టపరిహారంగా రూ25 వేలు ఇవ్వాలని.. ఖర్చులకు రూ.2 వేలుచెల్లించాలని పేర్కొన్నారు. చివర్లో మరో ట్విస్టు ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.27 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో బాటిల్ మీద రూ.9 కక్కుర్తికి చెల్లించాల్సిన మూల్యానికి సంబంధించిన తీర్పు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## హీరో విశాల్ ప్రశ్న.. విజయ్ మీడియా ముందుకు ఎందుకు రావడం లేదు..



**చెన్నై- నవభూమి:** తమిళగ వెట్రి కళగం (టీవీకే)పార్టీ స్థాపించిన సినీ హీరో విజయ్‌మీడియా ముందుకు ఎం దుకు రావడం లేదని హీరో విశాల్ ప్రశ్నించారు. విజయ్ రాజకీయ ప్రవేశంపై మీ స్పందన ఏంటని విశాల్‌ను మీడియా ప్రశ్నించగా, దానిపై ఆయన స్పందిస్తూ 'ముందు విజయ్‌ను మీడియా ముందుకు రమ్మనండి. ఆయన రాజకీయ పార్టీ స్థాపించి యేడాది పూర్తయింది. ఇప్పటివరకు ఒక్కసారంటే ఒక్కసారి కూడా మీడియా ముందుకురాలేదు. %నన్ను ప్రశ్నలు అడిగేముందు ముందు విజయ్‌ను ప్రశ్నించండి. విజయ్ మీడియాతో సమావేశమైతే మీరు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి' అని విశాల్ అన్నారు. విజయ్ విషయంలో విశాల్ చెప్పిన అభిప్రాయాన్ని పలువురు నెటిజన్లు స్వాగతిస్తున్నారు.

## పండుగ వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్..



**న్యూఢిల్లీ-నవభూమి:** హోలీ పండుగను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ రంగులు జల్లుకుంటూ ఎంతో సంతోషంగా దీనిని జరుపుకుం టారు. ఈ పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. దీని వల్ల సులభంగా ట్రైన్ టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఏ ఏ రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్స్ ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..స్పెషల్ ట్రైన్స్ వివరాలు ఇవే..హనుమకొండ జిల్లాలోని కాజీపేట మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట మీదుగా ఢిల్లీ హాజరత్ నిజాముద్దీన్ కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ నడిపించనున్నారు. 07707 నెంబర్ తో గల రైలు ఈ నెల 6, 12, 16వ తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి నిజాముద్దీన్‌కు 8,14,18వ తేదీల్లో తెల్లవారుజామున 1. 30 గంటలకు చేరుకుంటుందని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 14, 18వ తేదీల్లో 07708 నెంబర్ గల రైలు హాజరత్ నిజాముద్దీన్‌లో తెల్లవారుజామున 3.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని తెలిపారు.కాజీపేట, రామగుండం, మంచిర్యాల జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రపూర్, నాగపూర్, రాణి కమలపాటి, బీనా, ఝాన్సీ, అగ్రకాంట్, పాల్వాల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ ట్రైన్‌లో సెకండ్ ఏసి, థర్డ్ ఏసీ స్లీపర్ బోగీలో ఉంటాయి. ప్రయాణికులు %www.irctc.co.in% వెబ్సైట్ కి వెళ్లి టికెట్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

## హీరో విజయ్‌ది పగటికలే.. అందరూ ఎంజీఆర్ కాలేరు



**చెన్నై-నవభూమి:** సినీ, రాజకీయ రంగాల్లో చక్రం తిప్పిన ఎంజీఆర్‌లా ఎదిగి, వచ్చే ఏడాది రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ పగటికలలు కంటున్నాడని అన్నాడీఎంకే సీనియర్ నేత, మాజీమంత్రి డి.జయకుమార్ విమర్శించారు, ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, అధికారంలో లేనప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండేది అన్నాడీఎంకే మాత్రమేనన్నారు.విజయ్ పార్టీకి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ అసెంబ్లీ ఎన్నికలపై సలహాలిస్తున్నారని, అయితే అన్నాడీఎంకేను ముందుకు నడిపించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన దివంగత ముఖ్యమంత్రులు ఎంజీఆర్, జయలలిత ఎవరి సలహాలు లేకుండానే ప్రజల మెప్పుపొందేలా ఎదిగారన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 3శాతం ఎక్కువ ఓట్లు మాత్రమే పొంది డీఎంకే అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. డీఎంకే కూటమిలోవున్న డీపీఐ, సీపీఎం తదితర పార్టీలు అప్పుడే అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాయని, ఎన్నికలు దగ్గరపడే కొద్ది ఆ కూటమిలో మిగతా పార్టీలు కూడా ఇలాగే వ్యవహరించే అవకాశముందన్నారు.

## పెళ్లికి నిరాకరించిన యువతి.. ఆమెను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న ప్రియుడు



**బెంగళూరు-నవభూమి:**ఒక యువతి పెళ్లికి నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన ప్రియుడు కత్తితో గొంతు కోసి ఆమెను హత్య చేశాడు. ఆ తర్వాత అదే కత్తితో తన గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. యెల్లూర్ గ్రామానికి చెందిన 29 ఏళ్ల ప్రశాంత్ కుండేకర్, పెయింటర్‌గా పని చేస్తున్నాడు. 20 ఏళ్ల ఐశ్వర్య మహేష్ లోహర్‌ను ఏడాదిగా అతడు ప్రేమిస్తున్నాడు. పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లితో చెప్పాడు. అయితే ఆర్థికంగా స్థిరపడాలని ఆమె సూచించింది.కాగా, మార్చి 4న ఐశ్వర్య నివసిస్తున్న ఇంటికి ప్రశాంత్ వెళ్లాడు. తనను పెళ్లి చేసుకోవాలని మరోసారి అడిగాడు. ఆమె నిరాకరించడంతో వెంట తెచ్చిన విషాన్ని తాగాలని బలవంతం చేశాడు. ఐశ్వర్య ప్రతిఘటించడంతో జేబులో దాచిన కత్తిని బయటకు తీశాడు. ఐశ్వర్య గొంతు కోశాడు. దీంతో తీవ్ర రక్తస్రావంతో ఆమె మరణించింది.మరోవైపు ప్రశాంత్ కూడా అదే కత్తితో తన గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు కూడా అక్కడే చనిపో యాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకు న్నారు. ఇద్దరి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి

# హిందీ వ్యతిరేక ప్రతిజ్ఞలో డీఎంకే సభ్యుడి పాడుపని.. మహిళ గాజు లాగుతూ రచ్చ..



**చెన్నై- నవభూమి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు దేశ వ్యాప్తంగా త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని ఇటీవలే ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే దీన్ని ఏమాత్రం సమర్థించని తమిళనాడు సర్కారు పెద్ద యుద్ధమే సాగిస్తోంది. ముఖ్యంగా అక్కడి పార్టీల నేతలు హిందీ వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈక్రమంలోనే డీఎంకే నేతలు హిందీకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగానే డీఎంకే కౌన్సిలర్.. ఓవైపు ప్రతిజ్ఞ చేస్తూనే మరోవైపు మహిళ గాజు లాగాడు. ఆమె వద్దని వారిస్తున్నా వినకుండా పదే పదే గాజును లాగుతూ కెమెరాకు చిక్కాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.
తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీకి కేంద్ర ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న హిందీ వివాదం గురించి అందరికీ తెలిసిందే. అయితే దీనిపై తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ముఖ్యంగా డీఎంకే సభ్యులు దగ్గరుండి ప్రజలను హిందీ వ్యతిరేక కార్యక్రమాల్లో భాగం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కూనూరు మున్సిపాలిటీ పరిధిలో హిందీ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈక్రమంలోనే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఓ పాడు పని చేశారు. ముఖ్యంగా అంతా చాలా సీరియస్‌గా ప్రతిజ్ఞ చేస్తుండగా.. ఆయన మాత్రం ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు.
ఓవైపు ప్రతిజ్ఞ చేస్తూనే మరోవైపు తన పక్కనున్న మహిళ చేతికున్న గాజును లాగుతూ కనిపించారు. ముందుగా ఆమె నవ్వినా.. ఆపై చేతిని విదిలించుకుంది. కానీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ మాత్రం పట్టు వదలకుండా ఆమె చేతికున్న గాజును లాగుతూనే ఉన్నారు. ఈక్రమంలోనే సదరు మహిళ తన చేయిని కిందకూ, పైకి తిప్పుతూ అతడికి అందనివ్వలేదు. ఈ విషయం గుర్తించిన మరో మహిళ.. కౌన్సిలర్ చేయిని కిందకు తోసేసింది. కానీ అతడు మాత్రం అలాగే ప్రవర్తించాడు. అయితే ఇదంతా అక్కడి కెమెరాల్లో రికార్డు అయింది.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఇదేం పాడు పనిరా సామీ అంటూ కొందరు ప్రశ్నిస్తుంటే.. బంగారు గాజులు దొంగిలిస్తున్నాడంటూ మరికొంత మంది చెప్పుకొస్తున్నారు. వాస్తవానికి వీడియో చూస్తుంటే ఆయన దొంగతనం చేసినట్లుగా కనిపించడం లేదే. కావాలని మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు అర్థం అవుతుంది.

## కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీ తొలగించాలి..: సీఎం స్టాలిన్



**చెన్నై- నవభూమి:** దేశవ్యాప్తంగా త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి పెద్ద ఎత్తున గొడవ జరుగుతోంది. ముఖ్యంగా తమిళనాడు రాష్ట్రానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. రోజుకో మాటతో తమిళనాడు సీఎం బీజేపీ ప్రభుత్వాన్ని కడిగి పారేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. ముఖ్యంగా బీజేపీ నేతలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీకి నిజంగానే తమిళ భాషపై ప్రేమ ఉంటే.. దాన్ని మాటల్లో చెప్పడానికి బదులుగా చేతల్లో చూపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీ భాషను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆపూర్తి వివరాలు మీకోసం.దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అందరూ హిందీ, ఇంగ్లీషుతో పాటు ఓ స్థానిక భాషను కూడా నేర్చుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని చెప్పగా.. తమిళనాడు ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటోంది. తాము ఈ త్రిభాషా విధానాన్ని అస్సలే అమలు చేయమంటూనే.. హిందీ నేర్చుకోమని బలవంతం చేయొద్దని కోరుతోంది. మరోవైపు బీజేపీ సర్కారు పిల్లలు అన్ని భాషలు నేర్చుకుంటే మంచిదని.. కాబట్టి కచ్చితంగా హిందీ నేర్చుకోవాలని వివరిస్తోంది.ఈక్రమంలోనే తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బీజేపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని షాకింగ్ కామెంట్లు చేస్తున్నారు. హిందీ భాష 25 ప్రాంతీయ భాషలను మింగేసిందని ఇటీవలే చెప్పిన ఆయన.. రెండ్రోజుల క్రితమే ఉత్తరాధిలో మూడో భాష ఏందంటూ కేంద్రాన్ని ప్రశ్నించారు. అయితే తాజాగా మరోసారి సోషల్ మీడియా వేదికగా బీజేపీ సర్కారుకు ప్రశ్నలు సంధించారు. బీజేపీ నేతలు చెబుతున్నట్లుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజంగానే తమిళ భాషపై అంత ప్రేమ ఉంటే.. దాన్ని ఆయన చేతల్లో చూపించాలని వివరించారు.పార్లమెంట్‌లో సెంగోల్‌ను ఏర్పాటు చేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుందని సూచించారు. అంతేకాకుండా హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా గుర్తించి.. మరిన్ని నిధులు కేటాయించాలని సీఎం ఎంకే స్టాలిన్ వెల్లడించారు. అంతటితో ఆగకుండా కేంద్ర బడ్జెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదని.. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలని కోరారు.రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపాలని.. దానికి బదులుగా తమిళ పేర్లు పెట్టమని చెప్పారు. తమిళ భాషపై ప్రేమను మాటల్లో చూపించడం కంటే కూడా.. ఇలా తాను చెప్పినట్లుగా చేసి చేతల్లో చూపిస్తే చాలా బాగుంటుందని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన ఎక్స్ వేదికగా చేసిన ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు.

## 1971 జనాభాలెక్కలు ఆధారంగా డీలిమిటేషన్..

### ప్రధానికి తమిళనాడు అఖిలపక్షం వినతి



**చెన్నై- నవభూమి:**నియోజక వర్గాల పునర్విభజనను 1971 జనాబా లెక్కల ప్రకారం 2026 నుంచి వచ్చే 30 ఏళ్లు వర్తించేలా చేయాలని, ఈ మేరకు పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇవ్వాలని కోరుతూ తమిళనాడు అఖిల పక్ష సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన ఈ అఖిల పక్ష సమావేశం బుధవారంనాడు జరిగింది. నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ అఖిల పక్ష సమావేశానికి 64 పార్టీలను ఆహ్వానించగా, 58 పార్టీలు (ఆర్గనైజేషన్లతో సహా) హాజరయ్యాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుదియ తమిళగం, పుదియ నీది కట్చి, నామ్ తమిళర్ కట్చి పార్టీలు సమావేశానికి గైర్హాజరయ్యాయి.జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వల్ల భారతదేశ సమాఖ్య వ్యవస్థకు, తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ఈ చర్యను అఖిల పక్ష సమావేశం ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తోందని ఆ తీర్మానం పేర్కొంది. దేశ సంక్షేమం దృష్ట్యా కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గడం ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేలా అప్పటి ప్రధాని 2000లో ఒక హామీ ఇచ్చారని, పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విజన విభజన 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉంటుందనే హామీ ఇచ్చారని, ఇదే తరహా డ్రాఫ్టును 2026 నుంచి రాబోయే 30 ఏళ్ల వరకూ వర్తించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హామీ ఇవ్వాలని ఆ తీర్మానం కోరింది. "పార్లమెంటులో ఎంపీల ప్రాతినిధ్యం పెంచాలనుకుంటే 1971 జనాభాలెక్కల ఆధారంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలకు వర్తించేలా రాజ్యాంగంలో మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అఖిలపక్షం విజ్ఞప్తి చేస్తోంది" అని ఆ తీర్మానం పేర్కొంది.
డీలిమిటేషన్‌కు తమిళనాడు వ్యతిరేకం కాదని, అయితే డీలిమిటేషన్ ప్రక్రియ గత 50 ఏళ్లుగా సాంఘిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రానికి శిక్ష కాకూడదని తీర్మానం పేర్కొంది. డీలిమిటేషన్ ప్రక్రియపై తమ డిమాండ్లు, నిరసనలు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమిళనాడు ఎంపీలు, దక్షిణాది రాష్ట్రాల ఎంపీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆయా పార్టీలను లాంఛనంగా ఆహ్వానించాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించినట్టు అ తీర్మానం పేర్కొంది.

# భారత్‌కు ట్రంప్ భారీ షాక్..

## ఏప్రిల్ 2 నుంచే ప్రతీకార సుంకాలు అమలు



**వాషింగ్టన్- నవభూమి:**అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి చాలా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. ముఖ్యంగా అనేక దేశాలపై సుంకాలు విధిస్తూ.. భయపెడుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో వంటి దేశాలపై సుంకాలు విధించి మార్చి 4వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన ట్రంప్.. తాజాగా భారత్, చైనాలపై కూడా సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వాటిని ఏప్రిల్ 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకు వస్తామన్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మంగళవారం రోజు ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. ఈక్రమంలోనే తాను చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ.. భవిష్యత్తులో తీసుకోబోయే కీలక నిర్ణయాల గురించి వెల్లడించారు. ముఖ్యంగా భారత్, చైనా వంటి దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను ఏప్రిల్ 2వ తేదీ నుంచి అమలు చేస్తామని ప్రకటించారు. ఆయా దేశాలు తమపై ఏ స్థాయిలో సుంకాలు విధిస్తున్నాయో కూడా వివరంగా చెప్పుకొచ్చారు.పలు దేశాలు దశాబ్దాల పాటు తమ దేశంపై సుంకాలు విధిస్తున్నాయని.. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్, ఇండియాలు ప్రముఖంగా అమెరికా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేస్తున్నట్లు ట్రంప్ వివరించారు. ఇది చాలా అన్యాయం అంటూనే.. భారత దేశం తమపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తుందన్నారు. తమ ఉత్పత్తులపై చైనా సగటు సుంకం యూఎస్ వసూలు చేసే దాని కంటే 2 రెట్లు ఎక్కువ అని చెప్పారు. అలాగే దక్షిణ కొరియా సగటు సుంకం 4 రెట్లు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.ఇప్పుడు అమెరికాకు సమయం వచ్చిందని.. ఆయా దేశాలు ఎంత సుంకాలు విధిస్తే తాము కూడా అంతే విధిస్తామని ట్రంప్ వెల్లడించారు. ముఖ్యంగా చైనా, భారత్‌లపై ఏప్రిల్ 2వ తేదీ నుంచి ప్రకటించిన సుంకాలను అమలు చేస్తామన్నారు. దీని వల్ల అమెరికా సంపన్నంగా మారుతుందని స్పష్టం చేశారు. అయితే ఏప్రిల్ 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయాలని ముందుగా భావించానని.. కానీ ఏప్రిల్ ఫూల్ అనే మీమ్స్ బారిన పడడం ఇష్టం లేకే దీన్ని 2వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.

## కుంభకోణం రూ.64 కోట్లు.. దర్యాప్తుకు రూ.250 కోట్లు..

# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు..



**న్యూఢిల్లీ-నవభూమి:**బోఫోర్స్ ముడుపుల కుంభకోణం దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు కానుంది. ఈ కుంభకోణంలో కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్‌మన్‌ను గతంలోనే అభ్యర్థించగా అతడు సానుకూలంగా స్పందించాడు. అనంతరం దీనికి సంబంధించి సీబీఐ అమెరికా అధికారులకు పలుమార్లు లేఖలు పంపినా స్పందన రాలేదు. తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇటీవల భారత హోంశాఖ నుంచి అమెరికా ( % ఖూూ % ) కు న్యాయపరమైన అభ్యర్థన లేఖ (లెటర్ రొటేటరీ) పంపేందుకు సీబీఐకి అనుమతి లభించింది.
1980ల నాటి బోఫోర్స్ కుంభకోణం అప్పట్లో దేశంలో అతిపెద్ద సంచలనం. తరచూ దేశ రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. 39 సంవత్సరాల క్రితం జరిగిన ఈ దర్యాప్తు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతూనే ఉంది. అయితే, తాజాగా ఈ కేసు మళ్లీ వార్తల్లోకెక్కింది. 2017లో ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ చీఫ్ మైఖేల్ హెర్ష్‌మన్ భారతదేశాన్ని సందర్శించినపుడు బోఫోర్స్ కుంభకోణంపై కీలక సమాచారం వెల్లడించారు. విదేశాల్లోని భారతీయులు కరెన్సీ నియంత్రణ చట్టాలను ఉల్లంఘించడంతో.. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేయడానికి 1986లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తనను నియమించిందని మైఖేల్ హెర్ష్‌మన్ పేర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణం దర్యాప్తును పక్కదారి పట్టించిందని.. బోఫోర్స్ కేసుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సీబీఐతో పంచుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మైఖేల్ హెర్ష్‌మన్ ఆరోపణల ఆధారంగా సీబీఐ తిరిగి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.దేశ రాజకీయాల్లో కలకలం రేపిన బోఫోర్స్.. బోఫోర్స్ కుంభకోణం 1980లలో వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత రాజకీయంగా తీవ్ర కలకలం చెలరేగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీడిష్ కంపెనీ బోఫోర్స్‌తో 400 155 ఎం.ఎం. హొవిట్జర్ తుపాకుల కోసం రూ.1,437 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో రూ.64 కోట్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కుంభకోణం రూ.64 కోట్లు అయితే దర్యాప్తుకే రూ.250 కోట్లు ఖర్చు చేసింది కేంద్ర దర్యాప్తు సంస్థ. అయినా, ఈ కేసులో లంచాలు చెల్లించినట్లు నిరూపించలేకపోవడంతో.. 2004లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులలో ఒకదానిలో బోఫోర్స్ కేసులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో మధ్యవర్తి ఒట్టావియో క్వాట్రోచీని కూడా 2011లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పులను సుప్రీంలో సవాల్ చేయగా తిరస్కరించింది. కాగా, అజయ్ అగర్వాల్ అనే న్యాయవాది 2005లో వేసిన పిటిషన్‌పై దర్యాప్తు సాగుతూ ఉంది.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమన్న భోజ్‌పురి నటుడు, పార్టీపై సస్పెన్స్..?



**పాట్నా-నవభూమి:** గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన భోజ్‌పురి నటుడు, గాయకుడు పవన్ సింగ్ ఈ ఏడాది చివర్లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు తెలిపారు. బీజేపీ నుంచి పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, దానికి కాలమే సమాధానం చెప్పాలని, ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టత లేదని ఒక చిత్రం ప్రమోషన్ వర్క్ కోసం వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.గత ఏడాది మేలో బీజేపీ నుంచి పవన్ సింగ్‌ను పార్టీ అదిష్ఠానం బహిష్కరించింది. కారాకాట్ నియోజకవర్గం నుంచి ఎన్డీయే అభ్యర్థిని అధికారికంగా ప్రకటించడంతో పార్టీ ఆదేశాలకు ఆయన ధిక్కరిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా అక్కడ పోటీలోకి దిగారు. దీంతో ఆయనను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది.

**రూ.16.75 కోట్ల ఆస్తులు**

పవన్ సింగ్‌కు రూ.16.75 కోట్లు విలువ చేసే స్థిరచరాస్తులు ఉన్నాయి. కారాకాట్ లోక్‌సభ ఎన్నికల్లో ఇంటిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన ఎలక్షన్ కమిషన్ ముందు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.11.70 కోట్ల స్థిరాస్తులు, రూ.5.04 కోట్ల చరాస్తులు ఉన్నాయి. చరాస్తుల్లో 5 బ్యాంకు అకౌంట్లు, మూడు కార్లు, మోటార్‌సైకిల్, రూ.31.09 లక్షల విలువైన నగలు, చేతిలో రూ.60,000 నగదు ఉన్నాయి.2022-23లో ఆయన ఆదాయం రూ.51.84 లక్షలుగా ఉంది. కాగా, పవన్ సింగ్ భార్య జ్యోతి సింగ్ సైతం కొద్దిరోజుల క్రితం రోహటాస్ నుచి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. బీహార్ అసెంబ్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో జరగాల్సి ఉన్నాయి.

## ట్రంప్‌ను మించిన సెక్యూరిటీతో ధ్యాన కేంద్రానికి కేజ్రీవాల్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల బహిరంగంగా ఎక్కువగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన పంజాబ్ రాష్ట్రం హొషియార్‌పూర్‌లోని "విపశ్యన" ధాన్య కేంద్రంలో బుధవారం నుంచి పదిరోజులు పాటు పాల్గొంటున్నారు. తాజాగా ఆయన 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలకు దారితీసింది. చుట్టూ కంచుకోట లాంటి భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన ధ్యాన కేంద్రానికి వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ గురువారం 6 మార్చి 2025


## నటి రన్యారావు ఇంట్లోనూ అధికారుల సోదాలు.. భారీగా బంగారం, నగదు పట్టివేత



కన్నడ నటి రాన్యా రావు ను బెంగళూరు విమానాశ్రయంలో రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు సోమవారం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆమె నుంచి 14.8 కిలోల బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు. పట్టుబడిన బంగారం విలువ దాదాపు రూ.12.56 కోట్లు ఉంటుందని అంచనా. అయితే, నగరంలోని లావెల్లె రోడ్డులోని ఆమె నివాసంలోనూ అధికారులు తాజాగా సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో మరో రూ.2.06 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.2.67 కోట్ల నగదు గుర్తించారు. ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ ఆమె వద్ద నుంచి రూ.17.29 కోట్ల విలువైన బంగారం, నగదు సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవలే కాలంలో బెంగళూరు విమానాశ్రయంలో జరిగిన అతిపెద్ద బంగారం అక్రమ రవాణా కేసుల్లో ఇది ఒకటి అని డీఆర్ఐ అధికారులు తెలిపారు. కాగా, 35 ఏళ్ల రన్యారావు కిచ్చా సుదీప్ హీరోగా నటించిన 'మాణిక్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు. ఆ తర్వాత 'వాఘా', 'పటాకీ' సినిమాల్లో నటించారు. అయితే, రాన్యా ఇటీవతే తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై అధికారులు నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో ఆమె నాలుగుసార్లు దుబాయ్ వెళ్లడాన్ని గమనించారు. ఎలాంటి అనుమానం రాకుండా.. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ఆమెపై నిఘా పెట్టిన డీఆర్ఐ అధికారులు సోమవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ ఐపీఎస్ అధికారికి ఆమె దగ్గరి బంధువని వారు తెలిపారు. ఆమె ఎయిర్‌పోర్టులో దిగినప్పుడల్లా తాను డీజీపీ





## డైరెక్టర్ తప్పుడు ఆరోపణలు చేశాడంటున్న హీరోయిన్

ఓటీటీ ద్వారా బాగా ఫేమస్ అయిన మలయాళ నటి అనస్వర రాజన్. 15వ ఏటనే ఇండస్ట్రీకి వచ్చిన అనస్వర తక్కువ కాలంలోనే వరుస సినిమాలతో బిజీ అయిపోయింది. మమ్ముట్టి, మోహన్‌లాల్ లాంటి సీనియర్ నటులతో నటించిన అనస్వర తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అమ్మడు నటించిన మిస్టర్ -మిసెస్ బ్యాచిలర్ సినిమా ఇప్పుడు రిలీజ్ కు రెడీ అయింది. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర డైరెక్టర్ దీపు కరుణకారన్ అనస్వరపై చేసిన ఆరోపణలకు ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అసలు విషయానికొస్తే ఇంద్రజిత్ సుకుమారన్, అనస్వర రాజన్ హీరో హీరోయిన్లుగా మిస్టర్ - మిసెస్ బ్యాచిలర్ అనే మూవీ చేశారు. ఈ సినిమా వాస్తవానికి గతేడాది ఆగస్టులోనే రిలీజ్ కావాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల సినిమా వాయిదా పడింది. అయితే కొన్నాళ్ల కిందట ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్న డైరెక్టర్ దీపు కరుణాకరన్, తమ సినిమా హీరోయిన్ అనస్వర రాజన్ ప్రమోషన్స్ కు అసలు సహకరించట్లేదని చెప్పడంతో దానిపై అనస్వర రెస్పాండ్ అయింది. డైరెక్టర్ అన్నీ అబద్ధాలే చెప్తున్నాడని, ఈ సినిమా కోసం ఇచ్చిన ఒకే ఒక ప్రమోషనల్ ఇంటర్వ్యూ తనదేనని, తన సోషల్ మీడియాలో కూడా సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ చేశానని తెలిపింది. అంతేకాదు ఆగస్టు లో రిలీజ్ అవాల్సిన సినిమా డేట్ మారుతున్న విషయం కూడా తనకు చెప్పలేదని, తనకు సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు చేసి తన పరువు తీయాలని ట్రై చేస్తే తాను ఎంతదూరమైనా వెళ్తానని ఆమె హెచ్చరించింది. ఇప్పటికే డైరెక్టర్ దీపు కరుణాకరన్‌పై అనస్వర రాజన్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు ఫిరాద్యు చేయగా, ప్రస్తుతం ఈ గొడవ మలయాళ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే అనస్వర రాజన్ నటించిన హిట్ సినిమా రేఖా చిత్రం ఈ శుక్రవారం నుంచి ఓటీటీలోకి రానుంది.

## అందుకే సూసైడ్ చేసుకున్నా: కల్పన



టాలీవుడ్ పాపులర్ సింగర్ కల్పన తన నివాసంలో సూసైడ్ కు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నిజాంపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న కల్పన ఆరోగ్యం నిలకడగా ఉంది. నిద్ర మాత్రలను మింగి ఆత్మహత్యాయత్నం చేసిన కల్పన అసలు ఎందుకు ఇలా చేసిందోనని పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం కల్పన స్పృహలోకి వచ్చిందని తెలుస్తోంది. దీంతో పోలీసులు ఆమె ఆత్మహత్యాయత్నానికి గల కారణాన్ని అడిగి తన స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు. కేరళలో ఉన్న పెద్ద కూతురిని చదువుకోవడానికి హైదరాబాద్ రమ్మన్నానని, కానీ తను అక్కడే ఉంటానని చెప్పడంతో ఆవేదనతో నిద్రమాత్రలు మింగి చనిపోవాలనుకున్నట్టు కల్పన తెలిపింది. . త్వరలో సెట్స్‌కి అయితే కల్పన ఆరోగ్యాన్ని పరీక్షించిన వైద్యులు ఆమెకు ఊపిరితిత్తుల్లో నీరు చేరి ఇన్ఫెక్షన్ అయిందని తెలిపారు. కల్పన స్టేట్‌మెంట్ ను బట్టి ఆమె చాలా చిన్న విషయానికే ఆవేదనకు గురైందని అర్థమవుతుంది. కూతురు తను చెప్పిన మాట వినలేదని చనిపోవాలనుకున్న కల్పన మానసిక పరిస్థితి ఏం బాలేదని వైద్యులంటున్నారు. తన రెండో భర్త ప్రసాద్‌తో కలిసి కల్పన నిజాంపేట్ లో నివాసముంటుంది. వ్యాపార రీత్యా ప్రసాద్ చెన్నై వెళ్లాడు. ఎన్ని సార్లు ఫోన్ చేసినా కల్పన అందుబాటులోకి రాకపోవడంతో డౌట్ తో ప్రసాద్, పక్కింటి వారికి ఫోన్ చేసి చూడమని చెప్పగా, ఎంతసేపు కాలింగ్ బెల్ కొట్టినా ఆమె రెస్పాండ్ అవకపోవడంతో విషయాన్ని కమ్యూనిటీ సెక్రరిటీకి చెప్పారు. ఆయన పోలీసులకు సమాచారమిచ్చి వారు రాగానే ఇంటి తలుపులు పగలకొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫస్ట్ ఫ్లోర్ లో కల్పన అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే ఆమెను దగ్గర్లోని హాస్పిటల్ కు తీసుకెళ్లి జాయిన్ చేశారు. అయితే కల్పన స్పృహలోకి వచ్చేవరకు పోలీసులు మాత్రం ఆమె మొదటి భర్త వల్లేమైనా కల్పన ఇబ్బంది పడుతుందేమో అనే కోణంలో ఆలోచించి ఆయన్ను విచారణ చేశారు.

## అల్లు అర్జున్‌లోకి లక్ష వాట్ల పవర్ నింపిన కమల్ హాసన్




లెజెండరీ కమల్ హాసన్ భారతీయ సినీపరిశ్రమలో నటనకు ప్రమాణాలు నేర్పిన ప్రతిభావంతుడు. కెరీర్ లో పలుమార్లు ఉత్తమ నట ప్రదర్శనకుగాను ఆయన జాతీయ అవార్డులు అందుకున్నారు. ఎన్నో అంతర్జాతీయ పురస్కారాలను గెలుచుకున్నారు. అలాంటి ఒక దిగ్గజ నటుడు పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటనను ప్రశంసించిన తీరు సర్వత్రా చర్చనీయాంశమైంది. పుష్ప - ది రైజ్ ప్రివ్యూని దేవీశ్రీతో పాటు వీక్షించిన కమల్ హాసన్, ప్రివ్యూ అనంతరం మీడియాతో మాట్లాడుతూ అల్లు అర్జున్, సుకుమార్ టీమ్ ప్రయత్నాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా బన్ని నటనను అద్భుతం అంటూ ఆయన కీర్తించారు. ఆ తర్వాత అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా జాతీయ పురస్కారాన్ని అందుకోవడం యాధృచ్ఛికం. - మెగా ఎంటర్టైనర్ కు రెడీ అవుతున్న అనిల్ ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రఖ్యాత హాలీవుడ్ రిపోర్టర్ మ్యాగజైన్ కవర్ పేజీని అలంకరించగా, ఈ పుస్తకాన్ని ప్రదర్శిస్తూ లెజెండరీ కమల్ హాసన్ ఇచ్చిన ఫోజ్ అంతర్జాలంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బన్ని లాంటి యువహీరోకి ఇది ఎంతో ఎనర్జీని నింపుతుందనడంలో సందేహం లేదు. నిజం చెప్పాలంటే లక్ష వాట్ల విద్యుత్ ని బన్ని శరీరంలోకి పంపించారు కమల్. అలాంటి లెజెండరీ నటుడి నుంచి చిన్న కాంప్లిమెంట్ వచ్చినా అది చాలా పెద్ద శక్తిని నింపుతుంది. ఇప్పుడు ఏకంగా మ్యాగజైన్ కవర్ పేజీనే ప్రమోట్ చేసారు కమల్ హాసన్. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడిలో కమల్ హాసన్ విలన్ పాత్ర సర్వత్రా ఉత్కంఠను పెంచింది. తదుపరి కల్కి సీక్వెల్ లో విశ్వనటుడి విశ్వరూపం వీక్షించేందుకు వీలుంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ తోను కమల్ హాసన్ ఓ సినిమాలో నటిస్తే చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ప్రభాస్- కమల్ హాసన్ కలయికలో 1000 కోట్ల క్లబ్ సినిమా సాధ్యమైంది. తదుపరి అల్లు అర్జున్ - కమల్ హాసన్ కలయికలో మరో 1000 కోట్ల క్లబ్ సినిమాని చూడాలని ప్రజలు ఆశపడుతున్నారు. అయితే ఆ ఇద్దరినీ కలిపే పవర్ ఫుల్ స్టోరి ఏ దర్శకుడి వద్ద ఉంది? అన్నది ఇప్పటికి సస్పెన్స్. ఈ ప్రాజెక్ట్ ఎప్పటికి కుదురుతుందో వేచి చూడాలి.

## అకీరా హీరో అయితే కచ్చితంగా హీరోయిన్ ఆమెనే ఉండాలట.. !



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇక రాజకీయాలలోకి వచ్చాక పవన్ సినిమాలపై ఫోకస్ తక్కువగా పెడుతున్నాడు. రానున్న రోజులలో పవన్ ఎక్కువగా సినిమాలు చేసే అవకాశం లేదు. దీంతో పవన్ తనయుడు అకీరాని హీరోగా చూడాలని అభిమానులు అనుకుంటున్నారు. అకీరా నందన్ తొలిసినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందని కొన్నాళ్లుగా జోరుగా డిస్కషన్ జరుగుతుంది. అయితే పవన్ తన వారసుడు అకీరా నందన్ ను అతి త్వరలో లాంచ్ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది. అకీరా నందన్ ను ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ లాంచ్ చేయనున్నట్టు సమాచారం. సూపర్ స్టార్ మహేశ్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ లను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసింది అశ్వినీ దత్ కాగా, ఇప్పుడు అకీరా నందన్ బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారని తెలుస్తోంది. అయితే అకీరా నందన్ హీరో అయితే ఆయన సరసన నటించే కథానాయిక ఎవరు అయితే బాగుంటుందనే చర్చ కూడా మొదలైంది.. అఖీరానందన్ ఎప్పుడు ఇండస్ట్రీలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చిన సరే హీరోయిన్ మాత్రం మహేష్ బాబు కూతురు సీతార అయి ఉండాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి పవన్ కళ్యాణ్ మహేష్ బాబు మధ్య మంచి స్నేహ బంధం ఉంది. ఈ క్రమంలో అకీరా సరసన సితారని హీరోయిన్‌గా పరిచయం చేయడానికి మహేష్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోవచ్చు. మరోవైపు సితార కూడా సినీ ఇండస్ట్రీలో తన సత్తా చూపించాలని ఎంతగానో అనుకుంటుంది. మరి అకీరా-సితార జంటగా ఎవరైన సినిమా తీస్తే మాత్రం అది బ్లాక్ బస్టర్ కావడం ఖాయం. ఇది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. కాగా, అకీరా నందన్ మొదటి సినిమాకు తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ దర్శకత్వం వహించనున్నాడని గత కొద్ది రోజులుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్‌తో 'పంజా' సినిమాను తెరకెక్కించిన విష్ణువర్ధన్, ఇప్పుడు అకీరా నందన్‌ను లాంచ్ చేయడంకి సంబంధించి కూడా పూర్తి క్లారిటీ రావలసి ఉంది.

## దాన్ని ఓ సమస్యగా సృష్టిస్తున్నారు.. ప్రియాంక -నిక్‌జొనాస్ మధ్య పదేళ్ల ఏజ్ గ్యాప్‌పై మధు చోప్రా



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్లలో ఒకరైన పీసీ.. 2017లో హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అక్కడ తనకంటే పదేళ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్ ను వివాహం చేసుకొని లాస్‌ఏంజెల్స్‌లో సెటిల్ అయిపోయింది. అయితే, వీరి వివాహంపై సోషల్ మీడియాలో అనేక ట్రోలింగ్స్ వచ్చాయి. ముఖ్యంగా ఏజ్ గ్యాప్ గురించి నెటిజన్లు తీవ్రంగా చర్చించుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య ఏజ్ గ్యాప్ గురించి ప్రియాంక తల్లి మధు చోప్రా తాజాగా స్పందించారు. ఏజ్ అనేది కేవలం సంఖ్యమాత్రమే అని అన్నారు. హృదయాలు, మనసులు కలవడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. 'ఏజ్ అనేది కేవలం నంబర్ మాత్రమే. దాన్ని కొందరు వ్యక్తులు సమస్యగా సృష్టిస్తున్నారు. ఇక్కడ హృదయాలు, మనసులు కలవడం చాలా ముఖ్యం' అని తెలిపారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా రాణించిన ప్రియాంక 'బేవాచ్'తో 2017లో హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అదే సమయంలో వయసులో తనకంటే పదేళ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్ తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్ల డేటింగ్ అనంతరం కుటుంబసభ్యుల అంగీకారంతో 2018లో ఈ జంట ఒక్కటయ్యారు. అనంతరం 2022 ఏడాదిలో సరోగసి ద్వారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు.

## టేబుల్ టెన్నిస్ ప్లేయర్ శరత్ కమల్ సంచలన నిర్ణయం



**చెన్నై-నవభూమి:** టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఏ శరత్ కమల్ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకనున్నారు. చెన్నైలో ఈ నెల చివరలో జరగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీనే చివరిదని ప్రకటించాడు. ప్రొఫెషనల్ అథ్లెట్‌గా చివరి టోర్నమెంట్ ఆడనున్నట్లు శరత్ కమల్ తెలిపాడు. సుమారు రెండు దశాబ్దాల పాటు టేబుల్ టెన్నిస్ క్రీడలో.. టాప్ ఇండియన్ ప్లేయర్‌గా శరత్ కమల్ తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. చెన్నైలో మార్చి 25 నుంచి 30వ తేదీ వరకు వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనున్నది. నా తొలి అంతర్జాతీయ టోర్నీని చెన్నైలోనే ఆడానని, ఇక నా చివరి అంతర్జాతీయ టోర్నీని కూడా చెన్నైలో ఆడనున్నట్లు శరత్ కమల్ చెప్పాడు. ఇదే తన చివరి ప్రొఫెషనల్ టోర్నీ అని 42 ఏళ్ల టీటీ ప్లేయర్ స్పష్టం చేశాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో శరత్ కమల్ ఆరు బంగారు పతకాలు గెలిచాడు. ఇక ఏషియన్ గేమ్స్‌లో రెండు సార్లు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. గత ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లోనూ శరత్ కమల్ పాల్గొన్నాడు. అతను అయిదు సార్లు ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కామన్‌వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో సాధించిన పతకాలు తన వద్ద ఉన్నాయని, కానీ ఒలింపిక్ మెడల్ లేదన్నాడు.

టేబుల్ టెన్నిస్ కెరీర్‌ను ఎంచుకున్న యువత రాబోయే కాలంలో ఒలింపిక్ మెడల్ గెలువాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్స్‌లో శరత్ కమల్ 42వ స్థానంలో ఉన్నాడు. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రకారం భారత్‌లో హయ్యెస్ట్ ర్యాంక్ ప్లేయర్ శరత్ కమలే.

## వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన స్టీవ్ స్మిత్



**దుబాయ్-నవభూమి:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ క్షణం నుంచి వన్డే క్రికెట్ నుంచి విరమణ తీసుకుంటున్నట్లు చెప్పాడు. తాజాగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలో.. ఆస్ట్రేలియా జట్టు సారధిగా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి పాలైంది. దీంతో 35 ఏళ్ల స్మిత్.. వన్డేల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు. స్టీవ్ స్మిత్ తన కెరీర్‌లో 170 వన్డేలు ఆడాడు. వాటిల్లో 5800 రన్స్ చేశాడు. దీంట్లో 12 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్యాట్ కమ్మిన్స్ గైర్హాజరీలో చాంపియన్స్ ట్రోఫీ కోసం స్టీవ్ స్మిత్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. తన వన్డే జర్నీ అద్భుతంగా సాగిందని, ప్రతి క్షణాన్ని ప్రేమించినట్లు స్మిత్ తెలిపాడు. తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత క్షణాలు ఉన్నాయని, మధుర స్మృతులు, జ్ఞాపకాలు ఉన్నాయని, రెండు ప్రపంచ కప్‌లు గెలవడం సంతోషంగా ఉందని, తనతో ఎంతో మంది జట్టు సభ్యుల్ని కెరీర్‌ను పంచుకున్నట్లు స్మిత్ తన ప్రకటనలో తెలిపాడు. 2027 వరల్డ్‌కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సమాయత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైందని స్మిత్ పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నానని, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆడేందుకు ఆసక్తిగా ఉన్నానని, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ పాల్గొనున్నట్లు చెప్పాడు. ఆస్ట్రేలియా తరపున వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్లలో స్టీవ్ స్మిత్ 12వ బ్యాటర్‌గా నిలిచాడు. 2015 నుంచి 2025 వరకు ఆస్ట్రేలియాకు 64 మ్యాచుల్లో

## సౌతాఫ్రికాతో సెమీస్.. న్యూజిలాండ్ ఫస్ట్ బ్యాటింగ్



**లాహెూర్-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ రెండో సెమీస్ లో ఇవాళ దక్షిణాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ ఎంచు కున్నది. వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని కివీస్ కెప్టెన్ సాంట్నర్ తెలిపాడు. ఇండియాతో ఆడిన జట్టుతోనే.. సెమీస్‌లోనూ ఆడతున్నట్లు కివీస్ కెప్టెన్ చెప్పాడు. దక్షిణాఫ్రికాపై వత్తిడి తేవాలన్న ఉద్దేశంతో ఫస్ట్ బ్యాటింగ్ తీసుకు న్నట్లు తెలిపాడు. టాస్ సమయంలో దక్షిణా ఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మాట్లాడుతూ.. టాస్ గురించి ఆందోళన చెందడం లేదని, మేం కూడా ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని చెప్పా డు. సౌతాఫ్రికా జట్టు ఓ మార్పు చేసిం ది. కెప్టెన్ బవుమా మళ్లీ జట్టులోకి వచ్చాడు. ట్రిస్టన్ స్టబ్స్ స్థానంలో బవుమా జట్టులో చేరాడు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**